నిర్భయవార్త తెలుగు దినపత్రిక
NIRBHAYA VARTHA
Digital Editions
www.nirbhayavaartha.in
https://nirbhayavaartha.in

# నిర్భయవార్త
తెలుగు దినపత్రిక
NIRBHAYA VARTHA TELUGU DAILY








సంపుటి : 13 సంచిక : 131 రంగారెడ్డి | శుక్రవారం 11 సెప్టెంబర్ 2026 | ఎడిటర్ : బవనారి రవికుమార్ | 11-09-2026 | September | పేజీలు : 8 | వెల : రూ॥ 1-00

Circulated To: Hyderabad-Rangareddy-Nizamabad-Warangal-Mulugu-Yadadri-Nalgonda-Karimnagar-Khammam-Medak-Sangareddy- Siddipet-Medchal-Jagityal-Vemulawada


# ఉద్యోగులకు గుడ్‌న్యూస్..
# సీఎం రేవంత్ కీలక హామీ



**హైదరాబాద్, నిర్భయవార్త ప్రతినిధి :** ప్రభుత్వం ఇచ్చిన ఆహ్వానం మేరకు ఉద్యోగుల సమస్యలపై చర్చించేందుకు సీఎం రేవంత్ రెడ్డిని జేఏసీ ప్రతినిధులు కలిశారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా క్షేత్ర స్థాయిలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు, పెరుగుతున్న పని ఒత్తిడి, ఉద్యోగ సంఘాల నాయకులపై ఏర్పడుతున్న ఒత్తిడి వంటి అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ప్రత్యేకంగా ఆరు డీఏలు పెండింగ్‌లో ఉండటంతో ఉద్యోగులకు కలుగుతున్న ఆర్థిక నష్టం, అలాగే పీఆర్సీ కమిటీ నివేదిక ఆలస్యం కావడం వల్ల ఉద్యోగుల్లో నెలకొన్న ఆవేదనను వివరించారు. ఉద్యోగుల సమస్యలపై (మిగతా 3లో..)


# మహిళా కానిస్టేబుళ్లతో స్పీకర్ భేటీ..
# అసెంబ్లీ బందోబస్తు ఘటనపై ఆరా



**హైదరాబాద్, నిర్భయవార్త ప్రతినిధి :** అసెంబ్లీ బందోబస్తు విధుల్లో ఉన్న మహిళా కానిస్టేబుళ్లతో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ నెల 7న అసెంబ్లీ పరిసర ప్రాంతంలో బీఆర్ఎస్ ఆందోళన సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణలో మహిళా పోలీసులు ఎదుర్కొన్న ఇబ్బందులపై ఆయన ఆరా తీశారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే సమయంలో ఎదురైన పరిస్థితులపై ఆరా తీస్తూ వారి సమస్యలను సానుకూలంగా విన్నారు. (మిగతా 3లో..)

# 80 S ట్రెండ్‌లో మేము సైతం అంటున్న పోలీసులు..

**అదిరిపోయే ఫోటో షేర్ చేసిన లేడీ ఆఫీసర్**




**హైదరాబాద్, నిర్భయవార్త ప్రతినిధి :** ప్రస్తుతం సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా 80S రెట్రో లుక్ ట్రెండ్ కనిపిస్తోంది. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్ బుక్, వాట్సాప్ ఎక్కడ చూసినా ఈ ఏఐ ఇమేజెస్ షేర్ చేస్తున్నారు. అయితే సాధారణ ప్రజలు, సినిమా తారలే కాకుండా ఎప్పుడూ బిజీ బిజీగా ఉండే రాజకీయ నాయకులు సైతం ట్రెండ్ ఫాలో అవుతున్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సైతం ఏఐ ట్రెండ్ ఫాలో అవుతూ తన ఫోటోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. రేవంత్ రెడ్డి మాత్రమే కాకుండా కిషన్ రెడ్డి మరికొందరు తమ 80S ట్రెండ్ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఇక ఇప్పుడు అధికారులు కూడా ఏఐ ట్రెండ్ ఫాలో అవుతూ ఫోటోలను షేర్ చేస్తున్నారు. తాజాగా మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి రెట్రో లుక్ ను మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ సోషల్ మీడియాలో షేర్ చేసింది. మేము ట్రెండ్ ఫాలో అవుతున్నాం.. అంటూ ఈ ఫోటోకు క్యాప్షన్ ఇచ్చారు. 80S' అయినా, ఇప్పుడైనా.. ఎప్పుడైనా.. యూనిఫామ్‌లో ఉన్న మహిళా పోలీసులకు సెల్యూట్ చేయాలని, గౌరవించాలని పేర్కొన్నారు. మహిళా పోలీసులు యాక్షన్‌లో లీడర్స్ అంటూ రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ ఫోటోలు వైరల్ అవ్వడంతో నెటిజన్లు సూపర్ మేడమ్ అంటూ కామెంట్స్ పెడుతున్నారు.

# చంద్రబాబుకు గురుదక్షిణ చెల్లిస్తుంద్రా: సీఎం రేవంత్‌పై హరీశ్‌రావు ఫైర్



**హైదరాబాద్, నిర్భయవార్త ప్రతినిధి :** దేశమంతా ఎల్‌నినో ప్రభావం ఉన్న ఈ తరుణంలో చుక్కచుక్క నీటిని ఒడిసిపట్టాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. గురువారం ఆయన తెలంగాణ భవన్‌లో కృష్ణా జలాలపై మాట్లాడుతూ.. రాష్ట్రంలో పంట పొలాలు ఎండుతుంటే, కృష్ణా జలాలను దుర్మార్గంగా, నిర్లక్ష్యంగా ఏపీకి వదులుతున్నారని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కళ్లముందే నీళ్లు పారుతున్నా ప్రజలకు ఇవ్వలేని పాలన సాగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**మార్షల్స్‌ను పెట్టి మమ్మల్ని ఎత్తుడు కాదు.. నదిలో నీళ్లను ఎత్తు**

పాలమూరుపై సీఎం రేవంత్‌రెడ్డికి ఉన్న ప్రేమ ఏంటో అర్థమైందని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. ఏపీ సీఎం చంద్రబాబుకు గురుదక్షిణ చెల్లించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. నికర జలాలు లేని వెలగొండకు ఏపీ నీళ్లు ఎత్తుకెళ్తోందని, నికర జలాల కేటాయింపు ఉన్న బీమా మోటార్లు మాత్రం ఎందుకు నడపడం లేదని సీఎం రేవంత్‌ను ఆయన సూటిగా ప్రశ్నించారు. కల్వకుర్తిలో మూడు మోటార్లు ఎందుకు బంద్ పెట్టారంటూ నిలదీశారు. అయితే, ఈ అంశంపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తనతో చర్చకు వస్తారా అని హరీశ్‌రావు సవాల్ విసిరారు. అసెంబ్లీలో మార్షల్స్‌ను పెట్టి మమ్మల్ని ఎత్తేయడం కాదు.. నదిలో నీళ్లను ఎత్తుకెళ్లకుండా అడ్డుకోవాలని రేవంత్‌రెడ్డిపై ఫైర్ అయ్యారు. తెలంగాణ రైతాంగ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారని హరీశ్ రావు పేర్కొన్నారు.

# కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదు.. సీఎం స్వగ్రామంలో రైతుల ఆవేదనపై కేటీఆర్ ట్వీట్

**హైదరాబాద్, నిర్భయవార్త ప్రతినిధి :**



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ సరఫరా తీరు పూర్తిగా మారిపోయిందని, మళ్లీ పాత రోజులు వచ్చాయంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లి రైతులతో కూడిన వీడియోను ఎక్స్ వేదికగా షేర్ చేస్తూ కాంగ్రెస్ పాలనపై విమర్శలు గుప్పించారు.

**వస్తున్న మార్పు ఇదేనా..?**

'కాంగ్రెస్ ఉంటే కరెంటు ఉండదు.. ఇది కాంగ్రెస్ తెచ్చిన మార్పు' అంటూ కేటీఆర్ తన పోస్టులో వ్యంగ్యాస్త్రాలు సంధించారు. సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహించే ఉమ్మడి జిల్లా, ఆయన సొంత ఊరైన కొండారెడ్డిపల్లిలోనూ రైతులు కరెంటు కోతలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరా సరిగ్గా లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని, (మిగతా 3లో..)

# భారత్-చైనా సంబంధాల్లో కీలక మలుపు..
# ఏడేళ్ల తర్వాత భారత్‌లో అడుగుపెట్టనున్న జిన్‌పింగ్



**ఢిల్లీ:** 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ భారత్‌లో పర్యటించే అవకాశం ఉంది. 2026 సెప్టెంబర్ 12-13 తేదీల్లో న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఈ సదస్సు జరగనుంది. ఈ పర్యటన ఖరారైతే, 2019లో జరిగిన మామల్లపురం అనధికారిక సమ్మిట్ తర్వాత, ఏడేళ్ల వ్యవధిలో ఆయన భారత్‌కు రావడం ఇదే తొలిసారి కానుంది.

(మిగతా 3లో..)

# ప్రతిపక్ష కుట్రను బలంగా తిప్పికొట్టండి..
## సీఎల్పీ భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు




**హైదరాబాద్, నిర్భయవార్త ప్రతినిధి :** అసెంబ్లీ కమిటీ హాల్‌లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం ఉత్కంఠభరితంగా సాగింది. ప్రభుత్వం వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా తీసుకున్న నిర్ణయాలు, అభివృద్ధి సంక్షేమ (మిగతా 3లో..)

నిర్భయవార్త
సంపాదకీయం
శుక్రవారం 11 సెప్టెంబర్ 2026

# ఇస్రోకు ప్రైవేటీకరణ ముప్పు

నేల, నీళ్లు, భూగర్భానికి ముప్పుగా మారిన ప్రైవేటీకరణ రక్కసి ఇప్పుడు అంతరిక్షానికీ ఎగబాకుతోంది. ఇప్పటికే ఎయిర్ ఇండియాను దిగమింగిన కార్పొరేట్ రాబందుల కళ్లు ఇప్పుడు భారత అంతరిక్ష సంస్థ (ఇస్రో)పై పడ్డాయి. ప్రజల సొమ్ముతో, ఆరు దశాబ్దాలకు పైగా వేలాది మంది శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు, కార్మికుల అంకితభావంతో నిర్మితమైన ఈ సంస్థ దేశ శాస్త్ర సాంకేతిక స్వావలంబనకు ప్రతీక. 1962లో కేరళలోని తుంబలో తడబడుతూ మొదలైన ఇస్రో ప్రయాణం నేడు ప్రపంచంలోనే ప్రముఖ అంతరిక్ష శక్తిగా మనదేశాన్ని నిలబెట్టింది. సైకిళ్ల మీద నమూనా రాకెట్లను తరలించిన దశ నుండి బాహుబలి సైజు ఉపగ్రహాలను ప్రయోగించే స్థితికి చేరింది. నిప్పులు చెరుగుకుంటూ రాకెట్లు నింగిలోకి దూసుకుపోవడం వెనుక ఇస్రోలోని ప్రతి ఒక్కరి కృషితో పాటు, దేశ ప్రజలు చేసిన త్యాగాలు ఉన్నాయి. ఫలితంగా దేశ ఆర్థిక వ్యవస్థను, ప్రజల దైనందిన జీవితాన్ని నేరుగా ప్రభావితం చేసే అనేక రంగాల్లోకి ఉపగ్రహ సాంకేతికతను ఇస్రో తీసుకువచ్చింది. దేశ భద్రతకు, ప్రజా సేవలకు అవసరమైన ఉపగ్రహాలను నిర్దిష్ట కక్ష్యల్లోకి చేర్చే ప్రయోగ వాహనాలను మన దేశంలోనే రూపకల్పన చేసి, తయారు చేసుకునే సామర్థ్యాన్ని సాధించింది. దేశ శాస్త్ర--సాంకేతిక స్వావలంబనకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. ఇంత ప్రతిష్టాత్మక సంస్థను నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం ప్రైవేటు రంగానికి అప్పగించనుందంటూ వస్తున్న వార్తలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. తక్కువ భూ కక్ష్యలోకి ఉపగ్రహాలను పంపేందుకు అభివృద్ధి చేసిన ఎస్ఎస్ఎల్వికి సంబంధించిన తయారీ, ప్రయోగ సౌకర్యాలను ప్రైవేటు భాగస్వామ్యానికి అనుమతించడం, తమిళనాడులోని తూత్తుకుడి ప్రాంతంలో ఈ తరహా ప్రయోగాల కోసం ప్రభుత్వ నిధులతో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తుండటం వంటి పరిణామాలు ఇప్పటికే చోటుచేసుకున్నాయి. ఇటీవల విక్రమ్-1 రాకెట్ విజయవంతమైన ప్రయోగానికి లభించిన విస్తృత ప్రచారం కూడా ప్రైవేటు అంతరిక్ష రంగానికి ఇస్తున్న కొత్త ప్రాధాన్యానికి ఒక సంకేతంగా చూడవచ్చు. శ్రీహరికోటలోని ఇస్రో ప్రయోగ సౌకర్యాలను ఉపయోగించుకునే ఈ ప్రయోగం జరిగింది. స్వయంగా ప్రధానమంత్రి ఈ సంస్థను అభినందించారు. అదే సమయంలో ఇస్రో చేసిన 'పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ ' (పిఎస్ఎల్వి)కు చెందిన రెండు ప్రయోగాలు వరుసగా విఫలం కావడం చర్చనీయాంశంగా మారింది. ఈ వైఫల్యాల వెనుక ఒక వ్యూహం ప్రకారం చేసిన కుట్ర ఉందన్న అనుమానాలకు ఆధారాలు లేకపోయినప్పటికీ పూర్తిగా విస్మరించలేం. ఈ ఏడాది మార్చి 25న పార్లమెంటులో సమర్పించిన శాఖపరమైన స్టాండింగ్ కమిటీ సైతం ఈ విషయాన్ని ప్రస్తావించడం ఇస్రోకు పొంచి ఉన్న ముప్పునకు నిదర్శనం. అంతరిక్ష రంగంలోని సాంకేతికతలను వాటి వాణిజ్య సామర్థ్యంతో పోలిస్తే చాలా తక్కువ ధరలకు ప్రైవేటు సంస్థలకు బదిలీ చేస్తున్నారని ఈ కమిటీ పేర్కొంది. ఇస్రోకు చెందిన తొమ్మిది ఉద్యోగ సంఘాలు ఇటీవల సంస్థ చైర్మన్‌కు ఈ విషయమై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ రాసిన లేఖ కలకలం రేపింది. పిఎస్ఎల్వి, ఎల్విఎం3, ఎస్ఎస్ఎల్వివంటి ప్రయోగ వాహనాల రూపకల్పన, అభివృద్ధి, తయారీ, పరీక్షలు, ప్రయోగ కార్యకలాపాలు భవిష్యత్తులో ఇస్రో ఆధ్వర్యంలోనే కొనసాగుతాయా, లేక ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తారా అని ఆ లేఖలో సంఘాలు ప్రశ్నించాయి. ఇస్రోను కేవలం పరిశోధన సంస్థగా పరిమితం చేసి, ఇప్పటివరకు స్వయంగా నిర్వహించిన తయారీ, ప్రయోగ సంబంధిత బాధ్యతలను ప్రైవేటు రంగానికి అప్పగిస్తే సంస్థ భవిష్యత్ పాత్ర ఏమిటని కూడా ఆ సంఘాలు నిలదీశాయి. భవిష్యత్తులో కొత్త నియామకాలు ఉంటాయా? ప్రస్తుత ఉద్యోగుల కెరీర్ అవకాశాలు ఎలా ఉంటాయి? దేశానికి కీలకమైన సాంకేతిక పరిజ్ఞానం బదిలీపై ఎలాంటి నియంత్రణలు ఉంటాయి అనే ప్రశ్నలకూ ఉద్యోగులు ఈ లేఖలో సమాధానాలు కోరడం గమనార్హం. ఉద్యోగుల ప్రశ్నలకు సమాధానమా అన్నట్లు ఇస్రోను ప్రభుత్వ ఆధీనంలోనే ఉంచుతామని చెబుతూనే, దాని సామర్థ్యాలను ప్రైవేటు సంస్థలకు విస్తృతంగా అందుబాటులోకి తీసుకువస్తామని, ప్రైవేటు ఉద్యోగులను నియమించుకుంటామంటూ ఇస్రో ఛైర్మన్ చెప్పిన మాటలు దేనికి సంకేతమో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ప్రజల పన్నుల సొమ్ముతో, దశాబ్దాల శాస్త్రీయ పరిశోధనతో అభివృద్ధి చేసిన సాంకేతిక పరిజ్ఞానం, మౌలిక వసతులు, ప్రయోగ సదుపాయాలు, శాస్త్రీయ నైపుణ్యం ప్రైవేటు సంస్థలకు ఏ ధరకు, ఏ నిబంధనలతో అప్పగిస్తున్నారన్నదే కీలక ప్రశ్న! ఒకవైపు విశ్వగురువునని చెప్పుకుంటూ, మరోవైపు ఉన్న కొద్దిపాటి వనరులను ప్రైవేటు కప్పగించడం ఎవరికి ఊడిగం చేయడమో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఒక రాకెట్ ఆకాశంలోకి ఎగిసినప్పుడు దానితో పాటు ఎగిసేది కొద్దిమంది కార్పొరేట్ల లాభాల కాంక్ష కాకూడదు! అది కోట్లాది భారతీయుల శాస్త్రీయ స్వప్నం. దానికి యజమానులు వారే! ఇస్రోను కాపాడటం అంటే కేవలం ఒక సంస్థను మాత్రమే కాపాడటం కాదు. దేశ శాస్త్ర స్వావలంబనను, ప్రజా సంపదను, భవిష్యత్ తరాల హక్కులను కాపాడటం! ఈ పోరాటంలో భాగస్వాములు కావడం ప్రతి ఒక్కరి బాధ్యత!


# అంకెలు...అబద్ధాలు..జిడిపి మాయ




కార్యక్రమాల అమలు, గణాంకాల శాఖ 2026-27 మొదటి త్రైమాసికానికి సంబంధించిన లెక్కలు విడుదల చేయగానే భారతీయ ఆర్థిక వ్యవస్థ బలంగా వృద్ధి చెందుతోందనే పరవశ కథనాల అల్లిక ఆరంభమైపోయింది. ఈ మొదటి త్రైమాసిక కాలంలో (ఏప్రిల్-జూన్)కు సంబంధించిన ఈ లెక్కలు 2026 ఆగస్టు31న విడుదలయ్యాయి. ఆ మరుసటి రోజునే ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పిఐబి) భారత దేశ జిడిపి పెరుగుదల గురించి ఒక చిత్రం ప్రచురించింది. '2026-27లో భారత ఆర్థిక వ్యవస్థ చాలా దృఢతరమైన దిశలో మొదలైంది. జిడిపి నిజమైన పెరుగుదల రేటు 7.8 శాతంగా దూసుకుపోతోంది.' అని పిఐబి చాలా ధైర్యంగా నొక్కి చెప్పింది. 2026 ఆగస్టు 31న విడుదలైన ప్రభుత్వ తొలి ప్రకటనలో ఒకలైన్ ఇలా వుంది: 2025-26 మొదటి త్రైమాసికకు సంబంధించిన పెరుగుదల రేటు 6.9 శాతం కాగా 2026-27 మొదటి త్రైమాసిక అంచనా 7.8 శాతంగా వుంది. 2025 ఆగస్టు 29న 2025-26 మొదటి త్రైమాసికకు సంబంధించిన పెరుగుదల రేటు అంచనా గుర్తున్నవారికి ఇది చాలా విచారం కలిగించవచ్చు. ఎందుకంటే ఆ సమయంలో ఏడాది కిందట వెలువడిన ఆ ప్రకటన కూడా ఇలాగే వుండింది. "2024-25 మొదటి త్రైమాసికకు సంబంధించిన పెరుగుదల రేటు 6.5 శాతం కాగా 2025-26 మొదటి త్రైమాసిక అంచనా 7.8 శాతంగా వుంది". కనుక ఈ ఏడాది 7.8 శాతం పెరుగుదల రేటు చాలా గొప్ప వేగవంతమైందనుకోవాలి, అయితే అసలు కథేమిటంటే గత ఏడాది 7.8 శాతంగా అంచనా వేసింది కాస్తా వాస్తవంలో 6.9 శాతానికి తగ్గించబడింది. కనకనే ఇక్కడెవరికైనా న్యాయంగా ఒక ప్రశ్న ఉదయించక మానదు. ఇప్పుడు చెబుతున్న ఈ 7.8 శాతం అంచనా వచ్చే ఏడాదికి వాస్తవమవుతుందన్న పూచీ ఏమిటి? అది ఆచరణలో తగ్గిపోదని ఎలా చెప్పడం? పిఐబి నిజమైన అభివృద్ధి గురించి తప్ప నిజమైన జిడిపి గురించి చెప్పడం లేదనుకున్నా- అది పాత సిరీస్‌లో పొందుపరుస్తున్న అభివృద్ధి లెక్కలు అధికారిక గణాంకాల కన్నా వేరుగా వున్నాయి. లేదంటే మనం నూతన జిడిపి సిరీస్ మాత్రమేగాక పాత సిరీస్‌కు సంబంధించిన లెక్కలు కూడా కొత్తగా అంచనా వేస్తున్నామనుకోవాలి. అలాగాక మనం 2011-12 ప్రాతిపదికగా పాత సిరీస్ తీసుకున్నామనుకుంటే అప్పుడు కూడా 2025-26 జిడిపి మరింత మెరుగ్గా వుండేది. తక్కువ స్థాయిలో జిడిపి, పెరుగుదల చూపని సగటు అభివృద్ధి రేటు ఏ విధంగా చూసినా అధికారిక లెక్కల ప్రకారమే అర్థమయ్యే చిత్రమిది. సరే సర్కారు వారు ఒక వాదన చేయొచ్చు. ఈ ఏడాది అంచనాలు కొత్త జిడిపి సిరీన్‌లో మరింత మెరుగుపర్చబడిన లెక్కల పద్ధతి ఆధారంగా రూపొందాయనొచ్చు. సెప్టెంబరు 1న వెలువడిన పిఐబి ప్రకటన మరో విషయం కూడా గొప్పగా చెప్పింది. "గత మూడు ఆర్థిక సంవత్సరాలలోనూ అసలైన జిడిపి అంచనాలు మరింత పెంచబడ్డాయి. మొదటి త్రైమాసిక పని తీరు అంతకు ముందు అంచనా వేసినదానికన్నా అధికంగా వుండటం జరుగుతుందని ఈ లెక్కలు చెబుతున్నాయి." ఈ ప్రకటనలో మొదటి భాగం పూర్తిగా అర్థరహితం, రెండవ భాగం పూర్తిగా అసత్యం. నిజమైన జిడిపి అన్నది వాస్తవానికి ఆ ఏడాదిలో వున్న నిజమైన ధరల ఆధారంగా అంచనా వేసింది (అంటే ఇప్పుడున్న ధరలతో లెక్కించింది లేదా నామమాత్రపు అంచనా). దాన్ని ఒక ప్రాతిపదికగా తీసుకునే ఆ ధరలు అలాగే వుంటాయనే భావనతో చేసింది. నిజమైన జిడిపి అంటే ధరల పెరుగుదలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత అంతకు ముందు ఉజ్జాయింపుగా వేసిన దానితో తేడా చూడటానికి మాత్రమే దాన్ని ఉపయోగిస్తారు. రెండు వేర్వేరు ప్రాతిపదిక సంవత్సరాల ఆధారంగా వేసిన లెక్కలను పోల్చడానికే వీలవదు. నిజంగా పోల్చగలిగిందేమంటే జిడిపి లెక్క కట్టడానికి ఉపయోగించిన పాత, కొత్త పద్ధతులను తీసుకుని ప్రస్తుత ధరల ఆధారంగా అంచనా వేయడం. ఆ విధంగా చూస్తే 2022-23 నుంచి 2025-26 వరకూ ఈ మార్పులు జిడిపి అంచనాల కన్నా ఇంకా తక్కువకు చేరతాయి. ఇక త్రైమాసిక అంచనాలను పోల్చి చూస్తే గనక ఈ హెచ్చుతగ్గు తేడాలు మరింత తీవ్రంగా కనిపిస్తాయి. ఈ కొత్త సిరీస్ అంచనాలు ఏ విధంగా చూసినా గడచిన నాలుగేళ్లలో 6.9 శాతం నుంచి 7.6 శాతం మధ్యలో ఎంతో తక్కువగా వుంటాయి. అందువల్ల అప్పుడు మన అంచనాలను ఇప్పుడు చెప్పేదానికన్నా మరింత దిగువకు తీసుకుపోవలసి వుంటుంది. అలాంటప్పుడు ఇప్పటి లెక్కలు కచ్చితమైనవే గనక భారత ఆర్థిక వ్యవస్థ అంతకు ముందుకన్నా చాలా బాగా పనిచేస్తుందని ఎలా చెప్పగలం? అయితే ఈ కొత్త పాత సిరీస్‌ల మధ్య ఒకే ఉమ్మడి అంశమేమంటే గత కొన్ని సంవత్సరాలలో నామమ్రాతపు జిడిపి పెరుగుదల రేటు బాగా పడిపోతున్నా అధికారిక అంచనాలు మాత్రం నిజమైన జిడిపి పెరుగుతుందనే చెప్పడం. ద్రవ్యోల్బణం రేటును తగ్గించి చూపడం ఇందుకు కారణం, జిడిపి రేట్లలో ఇమిడి వుండే ద్రవ్యోల్బణం రేటు వాస్తవంగా వినియోగదారుల ధరల సూచీకన్నా తక్కువగా చూపించడం ఇందుకు దారితీస్తుంటుంది. 2026-27 తొలి త్రైమాసికలో కూడా అంతర్గతంగా తీసుకున్న ద్రవ్యోల్బణం రేటు 2.5 శాతమే గాని వాస్తవంగా అది 3.9 శాతం వుంది. టోకు ధరల సూచి 9 శాతం వుంది. ఆఖరుకు పిఐబి ఇచ్చిన ప్రభుత్వ ప్రకటనలో చూపిన అయిదు ఉత్పత్తుల ధరల సూచికలు కూడా అదివరకటి సంవత్సరంతో పోలిస్తే అధిక ద్రవ్యోల్బణం రేటు చూపిస్తున్నాయి. చివరగా చెప్పాలంటే అధికారిక గణాంకాలు కష్టజీవుల వాస్తవ జీవితానుభవాన్ని మార్చలేవు. జీవన వ్యయం పెరుగుదల, ఉద్యోగావకాశాలు కుదించుకుపోవడం, చేసే పనితో వచ్చే ఆదాయాలు తగ్గిపోవడం వారు ఎదుర్కొంటున్న వాస్తవం. ఇది లెక్కలలోనూ కనిపిస్తుంది కానీ దాన్ని ఏవో మాయదారి కథనాల తెరలలో దాచిపెడితే దాన్ని ఎవరి అభివృద్ధి అనాలి?

# ప్రాణాంతక న్యాయం?

న్యాయమనేది ఎప్పుడైనా ప్రాణం పోసేదిగా వుండాలి గానీ తీయడమే పనిగా పెట్టుకోకూడదు. తప్పు చేసిన వారికైనా ఎన్నో రకాల శిక్షలుండగా కేవలం కుత్తుక కత్తిరించడమే కరెక్టని భావిస్తే ఎలా? కానీ ఆ న్యాయమూర్తి మాత్రం అదే రైటంటాడు. ఆయన సర్వీసుకు ఉరి తాడే గుర్తుగా పెట్టుకున్నాడా అనిపిస్తుంది కథ వింటే. ఆ ఉరిశిక్షల న్యాయమూర్తి పేరు రవికుమార్ దివాకర్. తాను ప్రాణం తీసినా పిరికి వాడనిపించుకోవడానికి సిద్ధంగా లేనని ప్రకటిస్తున్నాడు. ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్ నగర్ అదనపు జిల్లా న్యాయమూర్తిగా ఉన్న సెషన్స్ జడ్జి దివాకర్ గత అయిదు నెలల్లో విధించిన ఉరిశిక్షలు అక్షరాలా 22. సోమవారం నాడు ఒక వరకట్నం కేసులో మరో శిరచ్ఛేద శిక్ష విధించి పాతికతో రజతోత్సవం పూర్తి చేసుకోవాలన్నట్టుంది ఆయన తీరు. అన్నట్టు ఈయన కేవలం ఉరితీతలకే కాదు. మత వివాద కేసులకూ పెట్టింది పేరట. 2022లో జ్ఞానవాపి మసీదు సర్వేకు ఉత్తర్వులిచ్చింది కూడా సారువారే. తాజాగా మహ్మద్ నదీమ్ అనే నిందితుడు తన భార్య షెహజాదీని కిరోసిన్ పోసి నిప్పంటించిన కేసులో ఆయనకు ఉరి వేశారు. అత్యంత అరుదైన కేసులలోనే మరణశిక్ష వేయాలన్న నిబంధన దీనికి బాగా వర్తిస్తుందంటారు రవి దివాకర్. ఈ విచారణ క్రమంలో చాలా మంది సాక్షులు అడ్డం తిరిగారు. కానీ ఆమె మరణవాంగ్మూలమే ఆధారంగా చేసుకుని జడ్జి ఉరి వేశారు. కేసుల్లో తప్పులు తీవ్రమైనవే గానీ ఇలా కోర్టు కూడా వరుస ఉరితీతలతో చంపేయడమే జరుగుతుంది కదా అని ఒక ప్రశ్న తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ అనేక సంచలనాలకు కారణమవుతున్నారు. కొన్ని సానుకూల చర్యలు తీసుకున్నా వివాదాలకూ అవకాశమిస్తున్నారు. ఒకరిద్దరు అస్మదీయులకు పదవులు ఇవ్వడం దుమారం రేపింది. ఆ పైన అనవసరంగా ఆయన స్నేహితురాలు త్రిష పేరు తీసి వివాదాలు రగిలించేపని ప్రతిపక్షాలు, మీడియా చేస్తూనే వుంటాయి. ఈ క్రమంలోనే ప్రతిపక్ష నేత డింఎకె ఉదయనిధి స్టాలిన్ కొద్ది రోజుల కిందట డబుల్ మీనింగ్‌తో మాట్లాడి చర్యలకు గురైనారు. విజయ్ ప్రస్తుత శాసనసభా సమావేశాలలో ఈ విధమైన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. మహిళలను కించపరిస్తే ఊరుకోబోనన్నారు బాగానే వుంది. కానీ అదే సమావేశాలలో ఆయన మాజీ ముఖ్యమంత్రి స్టాలిన్‌ను అపహాస్యం చేసే విధంగా వ్యవహరించి విమర్శలకు గురైనారు. ఎవరినైనా వదలిపెట్టేది లేదంటూ దవడ సవరించుకున్నారు. ఏమంటే ఇది స్టాలిన్ ఆత్మకథలో రాసిందాన్ని గుర్తు చేసింది. ఎమర్జెన్సీలో తనను అరెస్టు చేసి హింసించినందువల్ల దవడ దెబ్బతిన్నదని స్టాలిన్ రాసిందేగాక ఆయన బాడీ లాంగ్వేజ్‌కు దాన్ని ఒక సంకేతంగా భావిస్తుంటారు. సి.ఎం విజయ్ అందుకే అలా చేశారని అందరూ భావించారు. సిపిఎం కార్యదర్శి షణ్ముగం గట్టిగా విమర్శించారు. కాంగ్రెస్, కమ్యూనిస్టుల మద్దతుతోనే విజయ్ సర్కారు నడుస్తుంది. ఈ విమర్శల వేటుకు విజయ్ కాస్త తగ్గి తాను అనుకోకుండా అలా అన్నానే గానీ ఎవరినీ ఇబ్బంది పెట్టాలని కాదని సంజాయిషీ చెప్పారు. ఇలాంటివన్నీ ముందే జాగ్రత్తపడాలి గానీ తర్వాతేమి చెప్పినా అడుసు తొక్కనేల చందంగా వుంటుంది మరి. సనాతనం, హిందూత్వం పేరుతో రెచ్చిపోయే బిజెపి, ఆర్.ఎస్.ఎస్



పరివార్‌లకు నిజానికి ఈ దేశంలో ఉన్న అపారమైన వైవిధ్యం, లోతుపాతులు తెలియదు. తెలసినా గౌరవించరు. ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్‌ను మించి అస్సాంలో హిమంత బిశ్వశర్మ, బెంగాల్‌లో సువేందు అధికారి తామే హిందూత్వ రక్షకులమని చెలరేగిపోతున్నారు కదా.. ఇప్పుడు దుర్గాపూజలపైనా తమ రాజకీయం ప్రయోగించబోయి భంగపడ్డారు. బెంగాల్‌లో దుర్గాపూజా పందిళ్లు ప్రసిద్ధమే కదా.. మూడున్నర దశాబ్దాల వామపక్ష పాలనలో అవేనాడూ వివాదం కాలేదు. సరికదా సర్వజన సంతోష కారణంగా నడుస్తూ వచ్చాయి. కానీ ఇప్పుడు బిజెపి పాలనలోనే దుర్గమ్మ కన్నెర్ర చేయవలసి వచ్చింది. ఏమంటే ఉత్తరాదిన తాము అనుసరించే సనాతనాన్ని వారు బెంగాల్‌పైనా రుద్దాలనుకున్నారు. మధ్యప్రదేశ్‌కు చెందిన బాగేశ్వర్ ధామ్ బాబా అధిక ప్రసంగం, బెంగాల్‌లో విహెచ్‌పి జారీ చేసిన ఆంక్షలు ఇందుకు కారణమైనాయి. దుర్గాదేవి పందిళ్లలో అన్ని రకాల ప్రసాదాలు పెడతారు. బెంగాల్‌లో కులమతాలకు అతీతంగా మాంసాహారం మరీ ముఖ్యంగా చేపలు తింటారు. అమ్మకు పెట్టే ప్రసాదంలో మాంసం ఉండకూడదని ఈ బాబా ఫర్మానా జారీ చేశారు. ఇక విహెచ్‌పి వారేమో హిందూయేతరులు ఈ పందిళ్లలోకి రావద్దని ఆదేశించారు. ఈ రెంటిపైనా ప్రజల్లో తీవ్ర నిరసన వచ్చింది. తరతరాల మా పద్ధతులను మీరెలా నిర్ణయిస్తారని వారు ఆగ్రహించారు. నషాళానికంటినా సర్కారు తోక ముడవక తప్పలేదు. దుర్గాదేవికి మాంసం ప్రసాదంగా పెట్టరాదని తామెన్నడూ ఆదేశించలేదని మంత్రి దిలీప్ ఘోష్ ప్రకటించాల్సి వచ్చింది. అలాగే పందిళ్ల పైనా నిబంధనలేమీ లేవన్నారు. మరోసారి బెంగాల్‌లో ఇలాంటి వేషాలు వద్దని చెబుతున్నారు విమర్శకులు. 'రుద్రాలిక, నయనజ్వాలిక కలకత్తా కాళిక నాలిక' అన్నట్టు అక్కడెలా కుదురుతుంది? బ్రహ్మసమాజం వంటి వాటికి జన్మనిచ్చిన బెంగాల్‌లో ఆరాధనా పద్ధతులు, సంస్కరణలూ అన్నీ ఉన్నాయి.

# ఉద్యోగులకు గుడ్‌న్యూస్.. సీఎం రేవంత్ కీలక హామీ

(మొదటి పేజీ తరువాయి)

సుదీర్ఘంగా చర్చించిన సీఎం తాను ఎల్లప్పుడూ ఉద్యోగుల పక్షాన ఉంటానని, ఒక్కొక్క సమస్యను పరిశీలించి పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు ట్రెసా రాష్ట్ర అధ్యక్షుడు కే గౌతమ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రమణ్?రెడ్డిలు తెలిపారు. అలాగే 6 డీఏలపై త్వరలోనే ప్రకటన చేస్తామని, పీఆర్సీ కమిటీ నివేదిక కూడా వెంటనే తనకు అందేలా అవసరమైన చర్యలు తీసుకుంటానని స్పష్టం చేసినట్లు చెప్పారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం సీఎం సానుకూలంగా స్పందించి హామీలు ఇవ్వడం పట్ల ట్రెసా రాష్ట్ర నాయకత్వం హర్షం వ్యక్తం చేస్తూ, ఉద్యోగుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. సీఎంను కలిసిన వారిలో ట్రెసా గౌరవాధ్యక్షుడు వంగా రవీందర్ రెడ్డి ఉన్నారు.

# మహిళా కానిస్టేబుళ్లతో స్పీకర్ భేటీ.. అసెంబ్లీ బందోబస్తు ఘటనపై ఆరా

(మొదటి పేజీ తరువాయి)

సమర్థవంతమైన విధులకు ప్రశంసలుఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మహిళా ఉద్యోగులు తమ విధులను ఎంతో సమర్థమంతంగా, బాధ్యతాయుతంగా నిర్వహించారని స్పీకర్ ప్రసాద్ కుమార్ కొనియాడారు. ఎంతటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా సంయమనం పాటిస్తూ శాంతిభద్రతలను కాపాడడంలో మహిళా సిబ్బంది చూపిన ప్రతిభ అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యయుత నిరసనలు, ఆందోళనల వేళ పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాల్సిన తీరును ఈ సందర్భంగా గుర్తుచేశారు. విధుల్లో భాగంగా ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకావద్దని, సిబ్బంది ఎప్పుడూ మనోధైర్యం కోల్పోవద్దని వారికి స్పీకర్ ప్రసాద్ కుమార్ భరోసానిచ్చారు.

## కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదు.. సీఎం స్వగ్రామంలో రైతుల ఆవేదనపై కేటీఆర్ ట్వీట్

(మొదటి పేజీ తరువాయి)

మోటార్లు నడుచుకోలేని పరిస్థితి ఏర్పడిందని రైతులు వాపోతున్న వీడియోను ఆయన ప్రస్తావించారు. కేసీఆర్ హయాంలో 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందుకున్న అన్నదాతలు, నేడు మళ్లీ పాత కష్టాలు ఎదుర్కొంటున్నారని కేటీఆర్ ట్వీట్ చేశారు.

# గణేష్ మండపాల నమోదు తప్పనిసరి

## : ఐనవోలు ఎస్సై కొంక అశోక్

**నిర్భయవార్త ప్రతినిధి, ఐనవోలు:**




ఐనవోలు మండల వ్యాప్తంగా వినాయక మండపాల ఏర్పాటుకు సిద్ధమవుతున్న నిర్వాహకులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని ఐనవోలు ఎస్సై కొంక అశోక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. చివరి నిమిషం వరకు వేచి చూడకుండా అధికారిక పోలీసు పోర్టల్ ద్వారా ముందుగానే మండపాల వివరాలను నమోదు చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.వినాయక మండపాల ఏర్పాటుకు సంబంధించిన వివరాలు ముందుగానే పోలీసులకు అందుబాటులో ఉంటే ఆయా ప్రాంతాల్లో అవసరమైన బందోబస్తు, ట్రాఫిక్ నిర్వహణతో పాటు భద్రతా ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టేందుకు అవకాశం ఉంటుందని ఎస్సై కొంక అశోక్ తెలిపారు. ఉత్సవాల సమయంలో భక్తులు, నిర్వాహకులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం సులభతరం అవుతుందని పేర్కొన్నారు.కావున ఐనవోలు మండల పరిధిలో గణేష్ మండపాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు అధికారిక పోలీసు పోర్టల్ https://policeportal.tspolice.gov.in/index.htm ద్వారా తమ మండపాల వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. నమోదు ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా ముందుగానే పూర్తి చేసి పోలీసు శాఖకు సహకరించాలని సూచించారుగణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్సై కొంక అశోక్ కోరారు. ఉత్సవాల సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు పోలీసు శాఖ సూచనలు, నిబంధనలను పాటించాలని తెలిపారు.మండపాల నమోదు ప్రక్రియకు సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి ఐనవోలు పోలీస్ స్టేషన్ నెంబర్ 8712685030ను సంప్రదించాలని ఎస్సై సూచించారు.

# వినాయక చవితి నేపథ్యంలో భద్రతా చర్యలు..

## డీజే నిర్వాహకులకు సీఐ కౌన్సెలింగ్

**నిర్భయవార్త ప్రతినిధి, రాయపర్తి:**




వినాయక చవితి వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా వర్ధన్నపేట సీఐ సంజీవరావు గురువారం రాయపర్తి పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. పండుగ సందర్భంగా విధుల నిర్వహణ, శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. అనంతరం డీజే సౌండ్ నిర్వాహకులకు కౌన్సెలింగ్ నిర్వహించి నిబంధనలు పాటించాలని సూచించారు. తహసీల్దార్ శ్రీనివాస్ సమక్షంలో డీజే నిర్వాహకులను



బైండోవర్ చేశారు.వినాయక చవితి నేపథ్యంలో మండలంలోని చెరువు ప్రాంతాలను సీఐ సంజీవరావు సందర్శించి నిమజ్జన ఏర్పాట్లు, పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా రాయపర్తి ఎస్సై ముత్యం రాజేందర్ మాట్లాడుతూ.. ప్రజలు వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని కోరారు. పోలీసు శాఖ సూచించిన నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ పొన్నం భాస్కర్, కానిస్టేబుళ్లు సంపత్, అనిల్‌కుమార్, నవ్య, సునీత, గణపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారత్-చైనా సంబంధాల్లో కీలక మలుపు.. ఏడేళ్ల తర్వాత భారత్‌లో అడుగుపెట్టనున్న జిన్‌పింగ్

(మొదటి పేజీ తరువాయి)

2020లో తూర్పు లడఖ్‌లోని గల్వాన్ లోయలో జరిగిన సరిహద్దు ఘర్షణల తర్వాత భారత్- చైనా సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అయితే, ఇటీవల ఇరుదేశాల మధ్య దౌత్య, సైనిక స్థాయి చర్చల ద్వారా సంబంధాలు మెరుగుపడుతున్న నేపథ్యంలో జిన్ పింగ్ రాక ప్రాధాన్యత సంతరించుకుంది.

**భారత్‌లో బ్రిక్స్-2026 సదస్సు ప్రత్యేకం..**

బ్రిక్స్ కూటమికి భారత్ అధ్యక్షత వహించడం ఇది నాల్గవసారి (గతంలో 2012, 2016, 2021లలో వహించింది. 2026 నాటికి బ్రిక్స్ కూటమి ఏర్పడి 20 ఏళ్లు పూర్తి కావడంతో ఈ సదస్సు ప్రత్యేకత సంతరించుకుంది. "నిలకడ, వినూత్నత, సహకారం, సుస్థిరత కోసం నిర్మాణం" అనే ఇతివృత్తంతో, "మానవత్వమే ప్రథమం" అనే విస్తృత దృక్పథంతో ఈ సదస్సు జరగనుంది. బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా సభ్యులుగా ఉన్న ఈ కూటమిలో ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, యూఏఈ, సౌదీ అరేబియా, ఇండోనేషియా చేరడంతో సభ్యుల సంఖ్య 11కి చేరింది.

**జిన్ పింగ్ పర్యటన ప్రాముఖ్యత..**

ఈ సదస్సు సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ మధ్య ద్వైపాక్షిక చర్చలు జరిగే అవకాశం ఉంది. ఎల్ఏసీ రేఖ వద్ద శాంతిభద్రతల పునరుద్ధరణ, వాణిజ్య వ్యత్యాసాల తగ్గింపు, ఆర్థిక లావాదేవీలు, అంతర్జాతీయ వేదికలపై గ్లోబల్ సౌత్ (అభివృద్ధి చెందుతున్న దేశాల) ప్రయోజనాల పరిరక్షణ వంటి అంశాలపై ఇరు దేశాల అధినేతలు చర్చించే అవకాశం ఉంది.

# ప్రతిపక్ష కుట్రను బలంగా తిప్పికొట్టండి..

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతిపక్షం తీరు, అసెంబ్లీలో జరిగిన పరిణామాలు, భవిష్యత్ వ్యూహంపై నేతలకు దిశానిర్దేశం చేశారు.

**బీఆర్ఎస్ తీరుపై తీవ్ర విమర్శలు**

అధికారం పోయినా అహంకారం వీడకుండా బీఆర్ఎస్ నాయకులు ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ అధ్యక్షతన సభను సజావుగా జరగకుండా కుట్రలు చేశారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. పోలీసు అధికారులను, ప్రజాప్రతినిధులను దూషించి మూడు రోజులు సభ జరగకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. అధికారులపై అనుచితంగా వ్యవహరించడం, మహిళా అధికారుల ముందు టీషర్టులు విప్పి ఇబ్బంది కలిగించడం, స్పీకర్‌ను అత్యంత అభ్యంతరకరంగా దూషించడం హేయమన్నారు. నిరసన తెలిపేందుకు ఎస్సీ సెల్ కార్యక్రమం చేపడితే దళితులు నడిచిన నేలను శుద్ధి చేసి అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష కుట్రను బలంగా తిప్పికొట్టి, ప్రభుత్వంపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ప్రజలకు తెలియజేసిన ప్రజాప్రతినిధులను అభినందించారు. జరిగిన సంఘటనలపై విచారణ చేపట్టడం జరిగిందని స్పష్టం చేశారు.

**సభలో క్రమశిక్షణ, హాజరుపై హెచ్చరిక**

సభ్యులు తప్పనిసరిగా సభలో చర్చల్లో పాల్గొనాలని, హాజరు శాతం తగ్గకుండా చూసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలు ఇచ్చిన హోదాను సరైన విధంగా ఉపయోగించుకోకపోతే భవిష్యత్తులో రాజకీయంగా రాణించలేరని హెచ్చరించారు. అందరికీ వెసులుబాటుగా ఉండాలనే అత్యంత చారిత్రక భవనంలో శాసనమండలిని నిర్వహిస్తున్నామని, అసెంబ్లీలో సెంట్రల్ హాల్‌ను ప్రారంభించుకుని దుద్దిళ్ల శ్రీపాదరావు పేరు పెట్టుకున్నామని గుర్తుచేశారు. సభ్యులు సభలో తమ నియోజకవర్గానికి సంబంధించిన సమస్యలను ప్రస్తావించాలని, అసెంబ్లీ జరిగినన్ని రోజులు సంపూర్ణ హాజరు ఉండాలని ఆదేశించారు. కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇవ్వకపోతే సునీతా లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రా రెడ్డి రాష్ట్ర స్థాయి నాయకులుగా ఎదిగేవారా అని ప్రశ్నించారు. పోలీస్ సిబ్బందిపై దాడి ఘటనను ప్రస్తావిస్తూ.. కేటీఆర్‌కు పోలీసుల్లో రేవంత్ రెడ్డి కనిపించినట్లున్నారని, అంత ఆక్రోశంతో అధికారులపై దాడులు చేశారని ఎద్దేవా చేశారు.

**కులగణన, ఓటర్ల జాబితాపై అప్రమత్తత**

దేశానికి మనం చేసిన కులగణన రోల్ మోడల్ అని, ఇది తెలంగాణ రాష్ట్రం సాధించిన ఘనత అని సీఎం అన్నారు. తెలంగాణ నమూనాను జాతీయ స్థాయిలో అమలు చేయాలని, దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఎస్ఐఆర్ పేరుతో ఓట్లు తొలగించే కుట్ర జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేగా గెలవాలనుకునే ప్రతి ఒక్కరూ ఓటు హక్కును కాపాడే అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని సూచించారు. దేశంలో వయోజనుల జనాభా 103 కోట్లుగా తేలితే, ఓటర్ల జాబితా మాత్రం 88 కోట్లుగా చూపుతున్నారని, దేశంలో 15 కోట్ల ఓట్లు గల్లంతయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్కడో ఏదో ప్రమాదం పొంచి ఉందని, ఎస్ఐఆర్ అంశాన్ని సీరియస్‌గా పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. సభ్యుల ప్రతి ప్రవర్తన రెండోసారి గెలుపుపై ప్రభావం చూపుతుందని, వ్యక్తిగత పనితీరు గెలుపు ఓటములను నిర్ణయిస్తుందని గుర్తుచేశారు. వెయ్యి రోజుల పాలనకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ, మీ సహకారంతోనే దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ కార్యక్రమాలను తీసుకువచ్చామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# దొరల గుండెల్లో వణుకు చాకలి ఐలమ్మ

## సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి

**నిర్భయవార్త ప్రతినిధి, అబ్దుల్లాపూర్మెట్:**



భూ స్వాములకి వ్యతిరేకంగా దొరల అరాచకాలకి వ్యతిరేకంగా భూ పోరాటానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని ఆమె పేరు వింటేనే దొరలకి గుండెల్లో వణుకు అని భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి అన్నారు.వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా గురువారం నాడు సిపిఐ అబ్దుల్లాపూర్ మెట్ మండల సమితి ఆధ్వర్యంలో రావి నారాయణ రెడ్డి కాలనీ ఫేజ్ 3 భూ పోరాట కేంద్రంలో సిపిఐ అబ్దుల్లాపూర్ మెట్ మండల కార్యదర్శి కామ్రేడ్ అజ్మీరా హరిసింగ్ నాయక్ అధ్యక్షతన నిర్వహించిన నివాళి కార్యక్రమానికి ముత్యాల యాదిరెడ్డి ముఖ్య అతిధిగా హాజరై చాకలి ఐలమ్మ చిత్ర పటానికి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా యాదిరెడ్డి మాట్లాడుతూ.. మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రతైతాంగ విప్లవాగ్ని చాకలి అయిలమ్మ అని.అయిలమ్మ కౌలుకు చేసే భూమిలో పండిన పంటని ధాన్యాన్ని తీసుకురమ్మని వందల మందిని దేశ్‌ముఖ్ ఐలమ్మ పంట దగ్గరకి పంపాడు వారిని ఎదురుకోవటంలో ఐలమ్మ చూపిన ధైర్య సాహసాలు, ఆమె తెగువ చరిత్ర ఎన్నటికీ మరువదని అన్నారు.రజాకార్ల ఉపసేనాధిపతి అయిన దేశ్‌ముఖ్ ఐలమ్మ ఇంటిని కూడా తగులబెట్టారు ఆమె పండించిన ధనాన్ని ఎత్తుకెళ్లారు.ఐలమ్మ కూతురుపై అత్యాచారానికి పాల్పడ్డారు.ఐలమ్మను అనేక రకాలుగా ఇబ్బంది పెట్టిన ఆమె నష్టపోయినప్పటికీ కూడా ఆమె కుటుంబం ఎర్రజెండాను వీడలేదు.పాలకుర్తి జనగామ ఉమ్మడి వరంగల్ ప్రాంతాల్లో రజాకార్ల,దేశ్ ముక్ ల,విసునూరు రామచంద్ర రెడ్డి లాంటి క్రూర భూస్వాముల ఎదిరించిన చాకలి ఐలమ్మ చరిత్రని తెలుసుకొని ఆమె పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అబ్దుల్లాపూర్ మెట్ మండల సహాయ కార్యదర్శి కేతరాజు నర్సింహా,బిఓసి జిల్లా కార్యదర్శి దాసరి ప్రసాద్,మెట్టు మండల కౌన్సిల్ కార్యవర్గ మరియు కౌన్సిల్ సభ్యులు,వట్టి నవనీత,డౌల రాములు,ఆవుల యాదగిరి,బాల్ రెడ్డి,చెంచేటి సుజాత,ఇశ్వరయ్య, అలివేలు, బిచ్చు నాయక్, వీణ,మధు,చాకలి నర్సింహా, శ్రీధర్ రెడ్డి,సంధ్య,కావేరి, నీల,షాహినా, క్రాంతి,జ్యోతి మరియు తదితరులు పాల్గొన్నారు

# టీఎంజేఎఫ్ రాష్ట్ర మూడవ మహాసభ కరపత్రాల ఆవిష్కరణ

**నిర్భయవార్త ప్రతినిధి, రాజన్నసిరిసిల్ల :**



రాజన్నసిరిసిల్లజిల్లాకేంద్రంలో తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర మూడవ మహాసభ కరపత్రాలను గురువారం రాష్ట్ర నాయకులు సర్వాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. టిఎంజెఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ అధ్యక్షతన బి సి సి ఈ భవన్ కోఠి హైదరాబాద్ లో నిర్వహించడంజరుగుతుందన్నారు. టీఎంజేఎఫ్ రాజన్న సిరిసిల్ల తాత్కాలిక కమిటీని అయన ప్రకటించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్‌చార్జిగా జింక శ్రీధర్, సిరిసిల్ల నియోజకవర్గం ఇన్‌చార్జిగా కొల్లూరి సంతోష్, వేములవాడ నియోజకవర్గం ఇన్‌చార్జిగా పెంట రామకృష్ణలను నియమించారు.సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి జింక శ్రీధర్ మాట్లాడుతూ సమాజానికి సమాచారాన్ని చేరవేయడంలో మాదిగ సామాజిక వర్గం కీలక పాత్ర పోసించేదని, మాదిగలే మొదటి విలేకరులని అన్నారు.ఈ సమాజంలో జరుగుతున్న సామాజిక వర్గాలకు చెందిన జర్నలిస్టుల భద్రత కోసం, న్యాయమైన డిమాండ్ పరిష్కారం కోసం టీ ఎం జె ఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. మాదిగలు ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, వృత్తిపరమైన ఇబ్బందులు, సామాజిక వివక్ష వంటి అంశాలపై చర్చించేందుకు రాష్ట్ర మూడవ మహాసభలు కీలక వేదికగా నిలుస్తాయని తెలిపారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, వృత్తి భద్రత కోసం ఐక్యంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని దళిత, మాదిగ జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు సామాజిక కార్యకర్తలు మహాసభలను విజయవంతం చేయడానికి సహకరించాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో జిల్లా, నియోజకవర్గ స్థాయిలో జర్నలిస్టులను సమన్వయం చేస్తూ ఫోరం బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు గొర్రె సుధాకర్, మల్యాల ప్రసాద్, పెంట మల్లికార్జున్, మల్యాల మధు కుమార్, జింక శ్రీకాంత్, నాగి సంతోష్, సుంకపాక వినయ్, ఉప్పరి సాయినాథ్, తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు

# జాతీయ పోషణ మాసం

## జాతీయ పోషణ మాసం పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్




ఖమ్మం, సెప్టెంబర్ 10 నిర్భయవార్త రిపోర్టర్.:జిల్లాలో సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8, 2026 వరకు నెల రోజుల పాటు జాతీయ పోషణ మాసం కార్యక్రమాలను ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.గురువారం మహిళా, శిశు, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ పోషణ మాసం ప్రారంభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ 'మన అంగన్వాడీ -- మన బాధ్యత' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ పోషణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని తెలిపారు. పిల్లలు, గర్భిణీలు, బాలింతలు, మహిళలకు మెరుగైన పోషకాహారం అందించడంతో పాటు పోషణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు జాతీయ పోషణ మాసం సందర్భంగా విస్తృత కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.పోషణ సేవలను బలోపేతం చేయడంలో కుటుంబాలు, సమాజం చురుకైన భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషణ సేవలు, సమతుల్య ఆహారం, ఆరోగ్యం, పరిశుభ్రత, తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.'మన అంగన్వాడీ -- మన బాధ్యత' నినాదం తో ప్రతి అంగన్వాడీ కేంద్రాన్ని ప్రజలకు చేరువ చేస్తూ, పోషణ కార్యక్రమాల్లో స్థానిక ప్రజలు, తల్లిదండ్రులు, మహిళా సంఘాలు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది భాగస్వామ్యం పెంచేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.జాతీయ పోషణ మాసం సందర్భంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పోషణ, ఆరోగ్యం, పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, కార్యక్రమాల వివరాలను సమగ్రంగా నమోదు చేసి విజయవంతంగా అమలు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, జిల్లా పంచాయతీ అధికారి వినోద్ కుమార్, సెర్ప్ అధికారులు, విద్యాశాఖ అధికారులు, పోషణ అభియాన్ డీసీ కె. బాబు, డీపీఏ శ్రీనివాస్, ఈవో, హబ్ కో ఆర్డినేటర్ సమీర్, తదితరులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు.




చర్ల, సెప్టెంబర్ 10 నిర్భయ వార్త ప్రతినిధి.:తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి సందర్భంగా గురువారం చర్ల మండల కేంద్రంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీపీఎం పార్టీ చర్ల మండల కార్యదర్శి మచ్చా రామారావు మాట్లాడుతూ, తెలంగాణలో భూస్వాములు, దొరల పెత్తనానికి వ్యతిరేకంగా పేదలు, రైతులు, కూలీలు ఎదుర్కొంటున్న దోపిడీకి వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ ధైర్యంగా పోరాడారని అన్నారు. తన భూమి హక్కు కోసం ప్రారంభమైన ఆమె పోరాటం, అనంతరం నాటి నిరంకుశ భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఒక గొప్ప స్ఫూర్తిగా నిలిచిందని పేర్కొన్నారు.చాకలి ఐలమ్మ కేవలం ఒక మహిళగా కాకుండా, పేదలు, మహిళలు, అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని మచ్చా రామారావు అన్నారు. భయపెట్టినా, బెదిరించినా వెనక్కి తగ్గకుండా అన్యాయాన్ని ఎదిరించిన ఆమె ధైర్యం నేటి తరానికి ఆదర్శమని తెలిపారు.ప్రస్తుత కాలంలో కూడా పేదలు, వ్యవసాయ కార్మికులు, రైతులు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆమెకు నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు ఐద్వా మండల కార్యదర్శి పొదుపుగంటి సమ్మక్క, నవీన్, వరదల వరలక్ష్మి, సూరమ్మ పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అలాగే సీఐటీయూ శ్రీ గణేష్ ఆటో యూనియన్ సీనియర్ నాయకులు జి. గురునాథం, దొంతు ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ ధనసరి సంపత్, ఉప కార్యదర్శి చల్ల అశోక్, యూత్ ప్రెసిడెంట్ కంచర్ల సతీష్, జంజర్ల తులసిరాం, బన్నీ, పవన్, వాసు, సాయి, మున్నా ఖాన్, పోతురాజు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త కోచ్ వేటలో సీఎస్కే..

## ధోని పెట్టిన షరతులివేనా..?

ఐపీఎల్ టోర్నీలో విజయవంతమైన జట్లలో చెన్నై సూపర్ కింగ్స్ ఒకటి. ఇప్పటి వరకు ఐదు సార్లు ఐపీఎల్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఇక సుదీర్ఘ కాలం సీఎస్కే జట్టుకు హెచ్ కోచ్‌గా సేవలు అందించిన స్టీఫెన్ ఫ్లెమింగ్ రెండు నెలల క్రితం ఆ పదవికి రాజీనామా చేశాడు. ఈ క్రమంలో కొత్త కోచ్ కోసం సీఎస్కే యాజమాన్యం వేట సాగిస్తోంది. ఇదే సమయంలో తరచూ ఫలానా వ్యక్తి.. సీఎస్కే హెచ్ కోచ్ అంటూ పలువురి పేర్లు వార్తల్లో వినిపిస్తుంటాయి. కానీ, అధికారికంగా మాత్రం వెల్లడికాలేదు. అయితే వచ్చే వారంలోనే సీఎస్కే ఓ నిర్ణయానికి రానుందని ఐపీఎల్ వర్గాలు పేర్కొన్నాయి.ఈ నేపథ్యంలో హెచ్ కోచ్ ఎంపిక విషయంలో టీమిండియా మాజీ కెప్టెన్, చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ ఎంఎస్ ధోని.. మేనేజ్‌మెంట్ ముందు రెండు షరతులు పెట్టినట్లు సమాచారం. అందులో మొదటిది... ప్రధాన కోచ్‌గా రాబోయే వ్యక్తి భారత్‌కు చెందిన వారై ఉండాలి. అలాగే, సహాయక సిబ్బందిని కూడా ఇక్కడి నుంచే తీసుకోవాలట. స్టీఫెన్ ఫ్లెమింగ్ బదులు ప్రధాన కోచ్ అవకాశం ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మైక్ హస్సీకి వస్తుందని చాలా మంది భావించారు. తాజాగా ధోని షరతు అతడికి అవకాశాలను సంక్లిష్టం చేస్తుందని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. హస్సీ గత కొన్నేళ్లుగా సీఎస్కేకు బ్యాటింగ్ కోచ్‌గా ఉన్న విషయం తెలిసిందే.ఇక ధోని రెండో కండీషన్ విషయానికి వస్తే.. కొత్తగా వచ్చే హెడ్ కోచ్ కేవలం సీఎస్కేతోనే పనిచేయాలి. గతంలో ఫ్లెమింగ్(న్యూజిలాండ్) జోహన్నెస్‌బర్గ్ సూపర్ కింగ్స్, టెక్సాస్ సూపర్ కింగ్స్ జట్లకు కూడా కోచింగ్ బాధ్యతలు నిర్వర్తించాడు. తాజాగా ధోని పెట్టిన కండీషన్ ప్రకారం... సీఎస్కే హెడ్ కోచ్‌గా ఎంపికైన వ్యక్తికి.. ఇదే ఫ్రాంచైజీకి ఉన్న మిగతా లీగుల్లోని జట్లతో సంబంధం ఉండకూడదు. ధోని షరతుల నేపథ్యంలో.. ఢిల్లీ క్యాపిటల్స్ ప్రధాన కోచ్ అయిన హేమంగ్ బదానీ పేరు తెరపైకి వచ్చింది. భారత్‌కు చెందిన బదానీకి కోచ్‌గా అపారమైన అనుభవం ఉంది. అలానే అతడికి ధోనితో మంచి సంబంధాలు ఉన్నట్లు క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. మరి.. సీఎస్‌కే మేనేజ్‌మెంట్ ధోని షరతుల ప్రకారమే ముందుకు వెళ్తుందా.. లేదా వేరే నిర్ణయం తీసుకుంటుందా అనేది తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సింది.




## ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులతో పోటీకి 'సై' అంటున్న శిల్పి నగర్, కేజీబీవీ పాఠశాలల విద్యార్థుని విద్యార్థులు ...

### భద్రాచలం ఎంఈఓ బెక్కంటి శ్రీనివాసరావు



భద్రాచలం సెప్టెంబర్ 10 నిర్భయ వార్త ప్రతినిధి: భద్రాచలం మండలంలోని శిల్పి నగర్ ప్రాథమిక పాఠశాల,కేజీబీవీ భద్రాచలం విద్యార్థులు చాలా చురుకుగా ఉత్సాహంగా గుణాత్మకమైన విద్య అభ్యసనతో ప్రైవేట్ స్కూలు విద్యార్థులతో పోటీకి వేము సైతం 'సై'అంటున్నారని మండల విద్యాశాఖ అధికారి బెక్కంటి శ్రీనివాస్ రావు అన్నారు. గురువారం నాడు భద్రాచలం పట్టణంలోని శిల్పి నగర్, కేజీబీవీ పాఠశాలలను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన





మాట్లాడుతూ వృత్తి పరంగా అనేక శిక్షణలలో నిమగ్నమై విద్యార్థి కేంద్రంగా తరగతి అభ్యసనా సామర్థ్యాల దిశగా పనిచేసిన ఉపాధ్యాయులతో సమగ్ర బోధనతో శిక్షణ తీసుకున్న, మేము సైతం ఏ పోటీకైనా సిద్ధం అని విద్యార్థులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ రెండు పాఠశాలలో విద్యార్థులకు అన్ని రకాల వసతులు, పచ్చదనం పరిశుభ్రత, మధ్యాహ్న భోజన నిర్వహణ, ఎఫ్ ఎల్ ఎన్ నిర్వహణ,రెమిడీయల్ క్లాసెస్ నిర్వహణ, బేస్ లైన్ పరీక్ష నిర్వహణ సంతృప్తిగా నిర్వహిస్తున్నారని ఉపాధ్యాయుల కృషిని ఎంఈఓ అభినందించారు. నేపథ్యంలో ప్రాథమిక స్థాయి పిల్లలకు ఎఫ్ఎల్ఎం మరియు 6,7 తరగతుల విద్యార్థులకు లిప్ లో ఉపాధ్యాయులు బేస్ లైన్ టెస్ట్ నిర్వహించి సాయంత్రం వేళ ప్రత్యేక తరగతులు నిర్వహించి కనీస అభ్యసన సామర్థ్యాలకు శ్రీకారం చుట్టుతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల రిసోర్స్ పర్సన్ ం. రామకృష్ణ పాఠశాల ప్రధానోపాధ్యాయిని కృష్ణకుమారి, ఉపాధ్యాయిని స్రవంతి, స్వచ్ఛ మిత్ర సేవకురాలు, మధ్యాహ్న భోజన నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు షూ, యూనిఫాం అందచేత.

### సౌకర్యాల కల్పనకు సర్పంచ్ హామీ




కారేపల్లి సెప్టెంబర్ 10 నిర్భయవార్త రిపోర్టర్ : సింగరేణి మండల కేంద్రంలోని సింగరేణి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు షూ, యూనిఫాం దుస్తులను సింగరేణి సర్పంచ్ మేదర వీరప్రతాప్ (టోనీ) గురువారం పంపిణి చేశారు. పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వం విద్యారులకు అందజేసిన దుస్తులను సర్పంచ్ అందజేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని పాఠశాలలో సౌకర్యాల కల్పనకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల చదువుల విషయంలో పేద కుటుంబాలకు ఎలాంటి అర్థిక ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు, షూలు అందించటమే కాక అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తూ ప్రోత్సహిస్తుందన్నారు. విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న ఏకైక ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమన్నారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో పాఠశాలల అభివృద్ధికి పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెద్దమ్మ భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు ఎండీ.జాకీర్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# బ్రిక్స్ సదస్సుకు ముందు భారత్-రష్యా మధ్య భారీ డీల్..




నిర్భయవార్త : బ్రిక్స్ సదస్సుకు ముందు భారత్-రష్యా అధినేతల మధ్య కీలక చర్చలు జరగబోతున్నాయి. ఆ సమావేశానికి ముందే, ఇరు దేశాలు 105 విమానాల భారీ ఒప్పందంపై చర్చలు ప్రారంభించాయి. రక్షణ, పౌర విమానయాన రంగాల్లో సహకారాన్ని పెంచే దిశగా ఈ డీల్‌ను కీలకంగా భావిస్తున్నారు భారత్‌లో ప్రాంతీయ విమానయానాన్ని విస్తరించేందుకు రష్యా 105 పౌర విమానాలను సరఫరా చేసే ప్రతిపాదనపై చర్చలు జరుగుతున్నాయి. ఇందులో ప్రధానంగా ఐఎల్-114-300 టర్బోప్రాప్ విమానాలు ఉండే అవకాశం ఉంది. ఈ విమానాలు చిన్న, మధ్యస్థ నగరాలను కలిపే ఉడాన్ వంటి ప్రాంతీయ కనెక్టివిటీ పథకాల కోసం అనువుగా ఉంటాయని రష్యా చెబుతోంది. రష్యా కేవలం విమానాలను విక్రయించడం మాత్రమే కాదు.. భారత్‌లోనే తయారీ, మెయింటెనెన్స్, టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ అంశాలను కూడా ప్రతిపాదించింది. సెప్టెంబర్ 11న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, పుతిన్ మధ్య ద్వైపాక్షిక సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో పౌర విమానాల ఒప్పందంతో పాటు ఎస్-400, ఎస్‌యు-57 స్టెల్త్ ఫైటర్ జెట్‌లు, బ్రహ్మోస్ అప్‌గ్రేడ్‌లు, అణుశక్తి సహకారం వంటి కీలక అంశాలు చర్చకు రానున్నాయి. ముఖ్యంగా రష్యా భారత్‌కు ఎస్‌యు-57 జెట్‌లను విక్రయించడమే కాకుండా, సాంకేతిక పరిజ్ఞానం బదిలీకి కూడా సిద్ధంగా ఉన్నట్టు వార్తలు వస్తున్నాయి. రక్షణ రంగంతో పాటు వాణిజ్య సంబంధాలను కూడా విస్తరించాలని ఇరు దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. 2030 నాటికి భారత్-రష్యా ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 100 బిలియన్ డాలర్లకు పెంచాలని లక్ష్యంగా నిర్ణయించారు.

## పండుగ వాతావరణం తలపించేలా మోడీ జన్మదిన వేడుకలు నిర్వహించాలి: పనతల సురేష్

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సి రిజర్వుడు స్థానాల్లో భాజపా జెండా ఎగరాలి: నిర్మలా కిషోర్ బొల్లిన



విజయవాడ సెప్టెంబర్ 10 నిర్భయవార్త సిటీ బ్యూరో :భాజపా రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా కోస్తాంధ్ర జోనల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, ఒంగోలు, బాపట్ల నెల్లూరు, తిరుపతి జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు తో పాటు రాష్ట్ర పదాదికారులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి సభా అధ్యక్షులు, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు పనతల సురేష్ గారు పలు అంశాలు చర్చించారు ముఖ్యంగా జిల్లాల వారీగా కమిటీలు, మండల కమిటీలు దసరా పండుగ లోపు పూర్తి చెయ్యాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉత్సాహవంతులు పోటీ చేయాలి అనే వ్యక్తులు పార్టీ ఆదేశిస్తే తప్పక పోటీ చేసి గెలుపుకు ప్రయత్నం చేయాలని ఆదేశించారు.రేపు సెప్టెంబర్ 17 మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ గారి జన్మదిన కార్యక్రమం సందర్భంగా నెల రోజులపాటు "సేవా సంకల్ప అభియాన్ " పేరుతో పలురకాల సేవా కార్యక్రమాలు చేయాలని కార్యక్రమాల జాబితా కేంద్ర పార్టీ రాష్ట్ర పార్టీకి రాష్ట్ర పార్టీనుండి మోర్చాలకు జాబితా ఇచ్చిన ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని పిలుపు నిచ్చారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, రాష్ట్ర ఎస్సీ మోర్చా ఇంచార్జి శ్రీమతి నిర్మలా కిషోర్ బొల్లిన మాట్లాడుతూ పార్టీలో మోర్చాల పాత్ర చాలా కీలకం అని 7 మోర్చాలు ఏడు గుర్రాల వాలే పార్టీ కోసం పరుగులు తియ్యాలని సూచించారు. ప్రస్తుతం రాష్ట్ర పార్టీ లో ఎస్సీ మోర్చా కార్యక్రమాల విషయంలో ప్రధమ స్థానంలో ఉందని దానిని నిలబెట్టే ప్రయత్నంలో భాగంగా అందరూ భాగస్వాములయ్యి సేవా సంకల్ప అభియాన్ విజయవంతం చేయాలని నాయకులను ఉద్దేశించి ప్రశాంగించారు. ప్రస్తుతం రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్స్ ఆధారంగా కేటాయించిన స్థానాల్లో ఔత్సహికులు తమ అభిప్రాయాన్ని రాష్ట్ర అధ్యక్షులు సురేష్ గారికి నేరుగా తెలిపితే అయన రాష్ట్ర పార్టీతో మాట్లాడి సిటు కేటాయించటంకోసం ప్రయత్నం చేస్తారని అలానే ప్రస్తుతం మనం చీణా కూటమిలో భాగంగా మనవంతు ప్రయత్నం చేసి కూటమి గెలుపుకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, పేరిచర్ల ఉదయ్ కుమార్, జి రాకేష్ చద్దా, బస్వారాజ్ పాల్గొనగా రాష్ట్ర పదాధికారులు వుల్లూరి గంగాధర్, కంతేటి బ్రహ్మయ్య, ఏనుముల నాగేశ్వరరావు, మేకల లక్ష్మణ్, జిల్లా అధ్యక్షులు సర్వశుద్ధి రాజు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా పోషణ మహోత్సవం

### ఆహార ప్రాముఖ్యతపై అవగాహన



కారేపల్లి, సెప్టెంబర్ 10: నిర్భయవార్త రిపోర్టర్: కారేపల్లి మండలంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సెక్టర్ సూపర్వైజర్ గీతబాయ్ చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ లో రోజువారీ ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు వంటి పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు సమతుల్య ఆహారం ఎంతో అవసరమని తెలిపారు.పోషకాహార లోపం వల్ల కలిగే సమస్యలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తల్లిదండ్రులకు వివరించారు. పరిశుభ్రత, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, స్వచ్ఛమైన నీటిని వినియోగించడం వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మ, అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది, తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లిలో సుబ్బయ్యకుంట చెరువు శిఖంలో ఇంటి నిర్మాణాలు?

### చెరువు శాశ్వత హద్దులు కేటాయించాలి.



కారేపల్లి సెప్టెంబర్ 10 నిర్భయవార్త రిపోర్టర్.: సింగరేణి మండలంలోని సుబ్బయ్యకుంట చెరువు శిఖం భూమి ఆక్రమణకు గురవుతోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సర్వే నంబర్ 171 పరిధిలో ఉన్న చెరువు శిఖం భూమిలో కొంతకాలంగా నిర్మాణాలు చేపడుతున్నారని, మరికొంత భూమిని ప్లాట్లుగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని వారు పేర్కొంటున్నారు.చెరువు శిఖంగా చెబుతున్న ప్రాంతంలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడంతో పాటు కొన్ని నిర్మాణాలకు విద్యుత్ మీటర్లు కూడా వచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు.దీంతో ఆయా నిర్మాణాలకు అవసరమైన అనుమతులు ఉన్నాయా? విద్యుత్ కనెక్షన్లు ఏ పత్రాల ఆధారంగా మంజూరు చేశారు? అనే విషయాలను సంబంధిత అధికారులు పరిశీలించాలని కోరుతున్నారు.సర్వే నంబర్ 171కు సంబంధించిన రెవెన్యూ రికార్డులను పరిశీలించి సుబ్బయ్యకుంట చెరువు అసలు విస్తీర్ణం, శిఖం భూమి హద్దులను నిర్ధారించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి హద్దులు గుర్తించాలని కోరుతున్నారు.అదేవిధంగా చెరువు పరిధిలో ఉన్నట్లు చెబుతున్న నిర్మాణాలకు పంచాయతీ అనుమతులు జారీ అయ్యాయా? విద్యుత్ కనెక్షన్లకు సమర్పించిన భూమి పత్రాలు ఏమిటి? అనే అంశాలనూ పరిశీలించాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.చెరువులు,శిఖం భూములు భవిష్యత్ అవసరాలకు ఎంతో కీలకమైనందున ఆక్రమణలకు అవకాశం లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.సర్వేలో ఆక్రమణలు ఉన్నట్లు నిర్ధారణైతే నిబంధనల ప్రకారం తొలగించి,చెరువు భూమిని పరిరక్షించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## గిరిజన సాంస్కృతిక పరిశోధన శిక్షణ సంస్థ 'ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ స్కీమ్' దరఖాస్తులకు ఆహ్వానం



భద్రాచలం సెప్టెంబర్ 10 నిర్భయ వార్త : శ్రీరామ్స్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో, ఖ్రూజ సివిల్ సర్వీసెస్ పరీక్ష 2027 (ప్రిలిమ్స్, మెయిన్స్ పర్సనాలిటీ టెస్ట్) కోసం 'ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ స్కీమ్' కింద అభ్యర్థులను ఎంపిక చేసే అర్హత పరీక్షకు హాజరయ్యేందుకు తెలంగాణ రాష్ట్రానికి చెందిన అర్హులైన ST, SC, BC అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించినట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్, మానసహిల్స్ (ద్ద ఉన్న 'ఖూూ స్టడీ సర్కిల్ ఫర్ ూం'లో రెసిడెన్షియల్ పద్ధతిలో (అంటే అక్కడే ఉంటూ చదువుకునేలా) 8 నెలల పాటు లేదా ప్రిలిమ్స్ పరీక్ష తేదీ వరకు (ఏది ముందైతే అది) ఉచిత కోచింగ్ మరియు మార్గదర్శకత్వం అందించబడుతుందని ఆయన అన్నారు.అభ్యర్థులు షవట్ఖుతీవ. ూతీఅతీఖుఎంఖుం.ఎశీఎ వెబ్సైట్ ద్వారా ఈనెల 9వ తేదీ నుండి 23వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు.దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు ఈనెల 25వ తేదీ మధ్యాహ్నం రెండు గంటల నుండి హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చునని అన్నారు.అభ్యర్థులకు ఈనెల 27వ తేదీ నాడు యూపీఎస్సీ, సిఎస్సి ప్రిలిమ్స్ ప్రమాణాల సమయం ప్రకారం ఉదయం 9 గంటల నుండి 11:30 గంటల వరకు మరియు మధ్యాహ్నం 2:30 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు స్క్రీనింగ్ పరీక్షలు జరుగుతాయని, అక్టోబర్ 1 నాడు అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన మరియు ఇంటర్వ్యూ నిర్వహించబడుతుందని, అక్టోబర్ 2న ఎంపికైన అభ్యర్థుల తుది ఫలితాలు వెలువడుతాయని, అక్టోబర్ 5 నుంచి తరగతులు ప్రారంభమవుతాయని ఆయన అన్నారు.

అభ్యర్థుల అర్హత ప్రమాణాలు:


1). వయస్సు: 1 ఆగస్టు, 2026 నాటికి అభ్యర్థి కనీసం 21 ఏళ్లు నిండి ఉండాలి. గరిష్ట వయస్సు పరిమితి: ూ మరియు ూజ అభ్యర్థులకు 32 ఏళు ,, దీజ అభ్యర్థులకు 32 ఏళ్లు మరియు ూఎజ (దివ్యాంగ) అభ్యర్థులకు 35 ఏళ్లు మించకూడదు. 2). విద్యా అర్హత: అభ్యర్థులు ఏదైనా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ లేదా దానికి సమానమైన అర్హతను కనీసం 50% మార్కులతో (ఫైనల్ పర్సెంటేజ్) ఉత్తీర్ణులై ఉండాలి. 3). ఆదాయ పరిమితి: కుటుంబ వార్షిక ఆదాయం రూ.3.00 లక్షలకు మించకూడదు. 4). అర్హత పరీక్ష: గిరిజన సంక్షేమ శాఖ, శ్రీరామ్స్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో నిర్వహించే స్క్రీనింగ్ పరీక్ష రాయడం ద్వారా ఇన్స్టిట్యూట్‌లో ప్రవేశం లభిస్తుంది. ఈ పరీక్షలో జీఎస్ పేపర్ మరియు సీఎస్ఏటీ అనే రెండు పేపర్లు ఉంటాయి. ప్రతి తప్పు సమాధానానికి 1/3 నెగటివ్ మార్కింగ్ ఉంటుంది. యూపీఎస్సీ సీఎస్ఈ ప్రామాణిక విధానం ప్రకారం మూల్యాంకనం జరగాలంటే, అభ్యర్థులు జీఎస్ పేపర్ కోసం సీఎస్ఏటీలో తప్పనిసరిగా అర్హత సాధించాల్సి ఉంటుందని ఆయన అన్నారు.

## ఏజెన్సీలో దళితులపై వివక్ష నశించాలి

### రాజ్యాంగ హక్కుల సాధనకు భద్రాద్రిలో సమరశంఖం

### సెప్టెంబర్ 12న కొత్తగూడెంలో ఏజెన్సీ ఎస్సీ జేఏసీ విస్తృత స్థాయి సమావేశం

### పోస్టర్ విడుదల చేసిన జేఏసీ సమన్వయకర్త అల్లూరి సాంబశివరావు




కొత్తగూడెం సెప్టెంబర్ 10 (నిర్భయ వార్త జిల్లా ప్రతినిధి ) తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఏజెన్సీ ప్రాంతాల సాకుతో స్థానిక దళితుల రాజ్యాంగబద్ధమైన హక్కులను కాలరాస్తున్నారని, ఈ సామాజిక, రాజకీయ వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని ఏజెన్సీ ఎస్సీ జేఏసీ సమన్వయకర్త అల్లూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 12న కొత్తగూడెంలోని సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో మధ్యాహ్నం 3:00 గంటలకు నిర్వహించనున్న ప్రత్యేక కార్యాచరణ సమావేశానికి సంబంధించిన ప్రచార పోస్టర్‌ను బుధవారం ఆయన ముఖ్య నేతలతో కలిసి ఆవిష్కరించారు.

**రాజ్యాంగం కల్పించిన హక్కులను లాక్కుంటారా?**

ఈ సందర్భంగా అల్లూరి సాంబశివరావు మాట్లాడుతూ... భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం సమానత్వ హక్కు, ఆర్టికల్ 15, 16 ప్రకారం ఉద్యోగ, సామాజిక రంగాల్లో వివక్ష లేని సమాన అవకాశాలు, ఆర్టికల్ 21 ప్రకారం స్వేచ్ఛగా జీవించే హక్కు దేశ పౌరులందరికీ వర్తిస్తాయని గుర్తుచేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి ఒకే రకమైన చట్టాలు, రాజ్యాంగ బద్ధమైన కమిషన్లు, బడ్జెట్ నిధులు కేటాయిస్తున్నప్పటికీ... ఏజెన్సీ ప్రాంతం అనే వంకతో దళితుల ప్రాథమిక హక్కులపై ఆంక్షలు విధించడం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని మండిపడ్డారు. తరతరాలుగా ఇదే గడ్డపై బతుకుతున్న దళితులను ద్వితీయ శ్రేణి పౌరులుగా చూడటం సరికాదని విమర్శించారు.

**ఏజెన్సీ ఎస్సీ జేఏసీ ప్రధాన డిమాండ్లు:**

స్థానిక రిజర్వేషన్ల పునరుద్ధరణ: తెలంగాణ ఆవిర్భావం తర్వాత రద్దు చేసిన జెడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ స్థానిక ఎస్సీ రిజర్వేషన్లను తక్షణమే పునరుద్ధరించి అమలు చేయాలి.భూహక్కు పట్టాల పంపిణీ: ఏజెన్సీలో నివాసముంటున్న దళితులకు నివాస స్థలాలు, సాగు భూములు, మరియు పోడు భూములపై ఎలాంటి ఆంక్షలు లేకుండా వెంటనే హక్కు పత్రాలు (పట్టాలు) ఇవ్వాలి.ఉద్యోగ అవకాశాల్లో ప్రాధాన్యత: ఏజెన్సీ ప్రాంతాల్లోని అటెండర్, అంగన్‌వాడీ టీచర్, ఆయా, స్వీపర్ వంటి స్థానిక ఉద్యోగాల నియామకాల్లో దళితులకు తగిన ప్రాతినిధ్యం, అవకాశాలు కల్పించాలి.ప్రత్యేక అభివృద్ధి ప్రణాళిక: ఖమ్మం, భద్రాద్రి, వరంగల్, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లోని ఏజెన్సీ ప్రాంతాల్లో తీవ్ర వెనుకబాటుతనానికి గురవుతున్న దళితుల సాధికారత కోసం ప్రత్యేక బడ్జెట్, అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలి.

**హక్కుల సాధనకు తరలిరండి!**

ఏజెన్సీ ప్రాంతాల పేరుతో దళితులకు జరుగుతున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ అన్యాయాలపై సుదీర్ఘంగా చర్చించి, భవిష్యత్ పోరాట కార్యాచరణను ప్రకటించేందుకు ఈ భేటీని ఏర్పాటు చేశామని సాంబశివరావు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతో పాటు పరిసర జిల్లాల నుంచి ఎస్సీ వర్గాల యువతీ యువకులు, మహిళలు, ఉద్యోగులు, విద్యావంతులు, మేధావులు ఈ సమావేశానికి భారీ సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## చర్ల మండలంలో నకిలీ ఎరువుల దందాపై సమగ్ర విచారణ చేపట్టాలి

### నకిలీ ఎరువులు విక్రయించే దుకాణాలను తక్షణమే సీజ్ చేయాలి

### ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఇరప రాజు దొర



చర్ల సెప్టెంబర్ 10 నిర్భయ వార్త ప్రతినిధి: చర్ల మండలంలో నకిలీ ఎరువుల దందా జరుగుతున్నట్లు వస్తున్న ఆరోపణలపై జిల్లా వ్యవసాయశాఖ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఇరప. రాజు దొర డిమాండ్ చేశారు.నకిలీ లేదా నాణ్యత లేని ఎరువుల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంత రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని అక్రమ వ్యాపారాలు నిర్వహిస్తే సహించేది లేదన్నారు.చర్ల మండలంలోని ఎరువుల దుకాణాల్లో ఎరువుల నాణ్యత, లైసెన్సులు, స్టాక్ రిజిస్టర్లు, బిల్లులు, కొనుగోలు--విక్రయాల రికార్డులను అధికారులు తక్షణమే తనిఖీ చేయాలని కోరారు. నకిలీ ఎరువులు విక్రయిస్తున్నట్లు నిర్ధారణ అయితే సంబంధిత దుకాణాలను వెంటనే సీజ్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రైతుల ప్రయోజనాలను కాపాడటం ప్రభుత్వ బాధ్యత. నకిలీ ఎరువుల దందాకు అడ్డుకట్ట వేయకపోతే ప్రజల పక్షాన ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఇరప. రాజు దొర హెచ్చరించారు.

# లెక్చరర్స్ కాలనీలో ఘనంగా ఇందిరమ్మ చీరల పంపిణీ

**అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి: గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి**

**నిర్భయవార్త ప్రతినిధి, హయత్ నగర్:**

ప్రజా పాలనలో భాగంగా ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని లెక్చరర్స్ కాలనీ డివిజన్‌లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కళ్లెం నరసింహారెడ్డిలతో కలిసి ఆయన లబ్ధిదారులకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదల అభ్యున్నతి ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తోందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్క మహిళకు ఇందిరమ్మ చీరల పంపిణీతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరుపేదలకు సక్రమంగా అందేలా పార్టీ శ్రేణులు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఎప్పుడూ ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో మహిళా లబ్ధిదారులు పాల్గొన్నారు.




# గ్రేటర్ పరిధిలో పోలీస్ నోటిఫికేషన్‌పై స్పష్టతనివ్వండి..

**ఏళ్ల తరబడిగా ఎదురుచూస్తున్న పోలీస్ ఉద్యోగ అభ్యర్థులు.. శాసనసభలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి... అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారని ప్రభుత్వానికి విజ్ఞప్తి.....**

**నిర్భయవార్త ప్రతినిధి, హైదరాబాద్:**

హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోని నాలుగు కమిషనరేట్ల పరిధిలో పోలీస్ ఉద్యోగాలకు సంబంధించిన నోటిఫికేషన్‌పై ప్రభుత్వం స్పష్టతనివ్వాలని ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి కోరారు. శాసనసభ సమావేశాల్లో ప్రశ్నోత్తరాల సమయంలో వివిధ అంశాలను లేవనెత్తిన ఆయన.... పోలీస్ ఉద్యోగ నోటిఫికేషన్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఏళ్ల తరబడిగా అభ్యర్థులు పోటీపరీక్షలకు సన్నద్ధమవుతున్న తరుణంలో అన్ని జిల్లాల్లో నోటిఫికేషన్ వచ్చినా... హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్‌గిరి, ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్ పరిధిలో నోటిఫికేషన్ రాక అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. ఈ అంశంపై ప్రభుత్వం స్పష్టతనివ్వాలని మల్‌రెడ్డి రంగారెడ్డి కోరారు. ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ప్రశ్నకు సమాధానమిచ్చిన కార్మికశాఖ మంత్రి వివేక్‌వెంకటస్వామి... ఉపముఖ్యమంత్రితో చర్చించి, స్పష్టతనిస్తామని చెప్పారు.



# ఈనాడు ప్రతిభా పాటవ పోటీలలో బహుమతులు గెలుచుకున్న కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ విద్యార్థులు

**నిర్భయవార్త ప్రతినిధి,వేములవాడ :**





వేములవాడ కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్లో ఈనాడు ప్రతిభా పాటవ వ్యాసరచన పోటీలను నిర్వహించారు సమాజంపై ఎల్ నినో ప్రభావం అనే అంశంపై విద్యార్థులు వ్యాసరచన పోటీలలో పాల్గొన్నారు. ఈ వ్యాస రచన పోటీలలో పదవ తరగతి చదువు తున్న సిహెచ్ విశ్వ రితీష్ ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి పదవ తరగతి చదువుతున్న సిహెచ్ నందదత్త, తృతీయ బహుమతి ఐ రిషిక్ ఏడవ తరగతి గాను బహుమతులు గెలుచుకున్నారు ఈ బహుమతులను కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ ప్రిన్సిపాల్ దరక్షన్ వసుపియా అందజేశారు. విద్యార్థులలో సృజనా త్మకతపెంపొందించడానికి ఇటువంటి వ్యాసరచన పోటీలు ఎంతోదోహదపడతాయని కరస్పాండెంట్ నరాల దేవేందర్,ప్రిన్సిపాల్ ధరక్షన్ వసూపియా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ విద్యార్థులు స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

# ట్రెండింగ్‌లో 'ఆది' లుక్ అదుర్స్

**80వ జ్ఞాపకాల్లో వేములవాడ ఎమ్మెల్యే సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన ఫొటో!**

**నిర్భయవార్త ప్రతినిధి, వేములవాడ:**



80వ దశకం నాటి జ్ఞాపకాలు ఇప్పుడు సోషల్ మీడియాలో మళ్లీ సందడి చేస్తున్నాయి.అప్పటి ఫొటోలను బయటకు తీస్తూ 80వ జనరేషన్ తమ జ్ఞాపకాలను వారి ఆత్మీయులతో పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఈ ట్రెండ్‌లో ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు సంబంధించిన పాత ఫొటో కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 80వ జనరేషన్‌ను తలపించేలా ఉన్న ఆది శ్రీనివాస్ పాత ఫొటో ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారింది.ఫొటోలో ఆయన లుక్,అప్పటి స్టైల్ చూసి వారి అభిమానులు,అనుచరులు ఆసక్తిగాస్పందిస్తున్నారు.అప్పట్లో మన ఆది శ్రీనన్న అచ్చం ఇలానే ఉండేవారు అంటూ ఆయనతో అనుబంధం ఉన్న పలువురు ఆత్మీయులు నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటున్నారు.పాత ఫొటోను చూసిన ఆది శ్రీనివాస్ సైతం ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నట్లు తెలుస్తోంది.చిన్ననాటి యువకుడి దశలోని జ్ఞాపకాలు ఒక్కసారిగా కళ్లముందు కదలాడటంతో ఆయనలోనూ నాటి రోజులపై ఒక ప్రత్యేకమైన అనుభూతి నెలకొంది.రాజకీయ జీవితంలో ఆయన అనుభవించిన కష్టాలు,కన్నీళ్లు,సాధించిన విజయాలకు నిదర్శనంగా ఈ ఫొటో ఇప్పుడు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.సాధారణంగా పాత ఫొటో అంటే కేవలం ఒక జ్ఞాపకం మాత్రమే.కానీ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ విషయంలో మాత్రం ఈ ఫొటో ఆయన రాజకీయ ప్రస్థానంలోని ఎన్నో మలుపులను గుర్తుచేస్తోందని ఆయన ఆత్మీయులు చెబుతున్నారు.రాజకీయాల్లో ఎదిగే క్రమంలో ఆయన ఎదుర్కొన్న కష్టాలు,ప్రజలతో మమేకమవుతూ సాగించిన ప్రయాణం,ఎన్నో ఏళ్ల పోరాటం తర్వాత సాధించిన రాజకీయ స్థానం.ఇలా గతాన్ని గుర్తుచేసుకుంటూ పలువురు భావోద్వేగానికిగురవుతున్నారు.ప్రస్తుతం వేములవాడ నియోజకవర్గంలో ఈ ఫొటోపై సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది.నాటి ఆది శ్రీనివాస్ లుక్‌ను చూసి అభిమానులు ఆసక్తికరమైన కామెంట్లు చేస్తుండగామరికొందరు కాలం మారినా ఆది స్టైల్ మారలేదు అంటూసరదాగాస్పందిస్తున్నారు.ఒక పాత ఫొటో ఎన్నో జ్ఞాపకాలురాజకీయ ప్రస్థానాన్ని గుర్తుచేసే అనుభూతిఇదే ఇప్పుడు వేములవాడలో ఆది 80వ లుక్‌కు సోషల్ మీడియాలో వస్తున్న క్రేజ్‌గా కనిపిస్తోంది.ట్రెండ్ ఏదైనా కష్టం,కన్నీళ్లు,క్రమశిక్షణ,పట్టుదలతో సాగిన ఆది శ్రీనివాస్ రాజకీయ ప్రస్థానం భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తోందనడంలో అతిశయోక్తి లేదు.ట్రెండింగులు వస్తుంటాయి,పోతుంటాయి కానీ,ప్రతినిత్యం ప్రజల సంక్షేమం,ప్రాంత అభివృద్ధి కోసం ఆలోచించే మా బాస్ లుక్స్ మాత్రం ఎల్లవేళలా అదుర్స్ అంటూ ఆయన అభిమానులు,పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# మధుయాష్కీ గౌడ్‌కు అభినందనల వెల్లువ

**ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్మన్‌గా నియామకంపై నేతల హర్షం**

**నిర్భయవార్త ప్రతినిధి, హైదరాబాద్:**

ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ జాతీయ చైర్మన్‌గా నియమితులైన మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్‌కు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఆయన నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు గురువారం బంజారాహిల్స్‌లోని ఆయన నివాసానికి తరలివచ్చారు. మధుయాష్కీ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి, పూలమాలలు, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించారు. జాతీయ స్థాయిలో పార్టీ అప్పగించిన బాధ్యతలను ఆయన విజయవంతంగా నిర్వర్తించి, ప్రొఫెషనల్స్ కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాలని నేతలు ఆకాంక్షించారు. మధుయాష్కీ గౌడ్‌ను అభినందించిన వారిలో ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు మోట రోహిత్, వైశ్య కార్పొరేషన్ మాజీ చైర్‌పర్సన్ కాల్వ సుజాత, గోట్స్ అండ్ షీప్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య, లైవ్ స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ చైర్మన్ చరణ్ కౌశిక్ యాదవ్, యాదవ కార్పొరేషన్ వైస్ చైర్మన్ గజ్జి భాస్కర్ యాదవ్ ఉన్నారు. అలాగే టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పృథ్వీ చౌదరి, టీపీసీసీ అధికార ప్రతినిధులు యోగేశ్వర్ రెడ్డి, లోకేష్ యాదవ్, ఓబీసీ విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్, మాజీ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ నోముల కృష్ణ గౌడ్, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు, బుడ్డా సత్యనారాయణ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు డివిజన్ అధ్యక్షులు గణేష్ రెడ్డి, శశిధర్ రెడ్డి, బాబా యాదవ్, కొల్లూరి శ్రీనాథ్, రమాకాంత్, డీసీసీ ఉపాధ్యక్షులు కొండోజు శ్రీనివాస్, బాలకృష్ణ యాదవ్, స్పోర్ట్స్ పర్సన్ దాము మహేందర్ యాదవ్‌తో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ అధిష్టానానికి, తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ మధుయాష్కీ గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులుగా ప్రసాద్,రాజు గౌడ్ ఎన్నిక

**నిర్భయవార్త ప్రతినిధి, అబ్దుల్లాపూర్మెట్:**

కరీంనగర్లో మూడు రోజుల పాటు జరిగిన ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీలో అబ్దుల్లాపూర్మెట్ మండలనికి చెందిన రావి నారాయణ రెడ్డి కాలనీ వాసి దాసరి ప్రసాద్ మరియు ఆర్కే నగర్ వాసి బైరగోని రాజు గౌడ్ ఇద్దరు ఎన్నికయ్యారు.ఎన్నిక అనంతరం దాసరి ప్రసాద్ మరియు బైరగోని రాజు గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా,కార్మిక వ్యతిరేక విధానాలను ఏఐటియుసి నాయకత్వంలో తిప్పి కొట్టడానికి కార్మిక లోకాన్ని ఏకం చేస్తామని,కార్మిక పోరాటాల ప్రాణ త్యాగాల ఫలితంగా సాధించిన పాత కార్మిక చట్టాలను రూపుమాపి వాటి స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మికులకి వ్యతిరేకమైన,కార్పోరేట్లకు అనుకూలమైన నాలుగు అక్రమ లేబర్ కోడ్ లని రద్దు చేసేంత వరకు మరియు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం,కష్టానికి తగ్గ ప్రతిఫలం అందేంత వరకు కార్మిక లోకానికి సముచిత గౌరవం దక్కేంతవరకు ఏఐటీయూసీ నాయకత్వంలో పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా విప్లాభివందనాలు తెలియజేస్తూ,తమ బాధ్యతని సమర్థవంతంగా నిర్వహిస్తామని అన్నారు.



# వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్ మధు

**నిర్భయవార్త ప్రతినిధి, వేములవాడ :**




వేములవాడ పట్టణంలోని చెక్కపల్లి బస్టాండ్ వద్ద వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వేములవాడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్ మధు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, నాయకులు చిలుక రమేష్, కూరగాయల కొమురయ్య, కౌన్సిలర్లు తోట రాజు, ఇప్పపూల అజయ్, కొక్కుల బాలకృష్ణ, రామతీర్థపు హరీష్,కట్కూరి శ్రీనివాస్ నాయకులు పులి రాంబాబు గౌడ్, అరుణ్ తేజ చారి, గుమ్మడి రాజేశం,తాటికొండ వాణి, ఆడెపు మల్లేశం, మైలారం రాము, ముంజ ఉమేందర్, కాసారాపు తిరుపతి, రాజు, కుతాడి రాజేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు.

# బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం

**నిర్భయవార్త ప్రతినిధి, వేములవాడ :**

బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక పద్మశాలి భవన్లో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ రాష్ట్ర జిల్లా శాఖల ఆదేశాల మేరకు ప్రతినెల నిర్వహించాల్సిన ముఖ్య కార్యకర్తల సమావేశం లో వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా చూస్తున్నాం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పదేళ్లు పాలన ఉండి ఏం చేయలేని బిఆర్ఎస్ పార్టీ రెండు కూడా కుమ్మక్కై ప్రజల్ని పక్కదోవ పట్టించడానికి డ్రామాలాడుతున్నారని ఓపక్క శాసనసభ సమావేశాలు నడుస్తుంటే ఈ చిల్లర కార్యక్రమాలు ఏంటని ప్రశ్నించారు ప్రతాప రామకృష్ణ గారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రజలు ఆలోచించి బిజెపి పార్టీని ఎంచుకునే రోజులు ముందు ఉన్నాయని అన్నారు రెండు పార్టీలు దొంగ నాటకాలతో సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవాన్ని అధికారికంగానిర్వహించలేకపోతున్నాయని అన్నారు మరో రెండేళ్లలో బిజెపి ప్రభుత్వం ఏర్పడ్డాక అధికారికంగా విమోచన దినోత్సవం నిర్వహిస్తామని హితవు పలికారు కార్యక్రమం అనంతరం స్థానిక ఎమ్మార్వో కి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు రేగుల శ్రీకాంత్, పిన్నింటి హనుమాన్లు, గుడిసె మనోజ్,బిల్లా కృష్ణ,కటకం శ్రీనివాస్, జవ్వాజి రాజశేఖర్,సాయి కృష్ణ,అన్నం నరసయ్య,రాకేష్,తదితరులు పాల్గొన్నారు




# ఏఐపీసీ చైర్మన్‌గా మధుయాష్కి గౌడ్ నియామకంపై హర్షం:

**కాంగ్రెస్ నేత పోచబోయిన సురేష్ యాదవ్ అభినందనలు**

**నిర్భయవార్త ప్రతినిధి, మన్సూరాబాద్:**

ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ జాతీయ చైర్మన్‌గా సీనియర్ నేత, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ నియమితులు కావడం పట్ల మన్సూరాబాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పోచబోయిన సురేష్ యాదవ్ హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సురేష్ యాదవ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజా సమస్యలపై నిరంతరం గళమెత్తే నిబద్ధత కలిగిన నాయకుడు మధుయాష్కి గౌడ్ అని కొనియాడారు. విద్యార్థి దశ నుంచే ప్రజా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొని, న్యాయవాదిగా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఆయన అపార అనుభవాన్ని గుర్తించి పార్టీ అధిష్టానం ఈ కీలక బాధ్యతలను అప్పగించడం అత్యంత సముచితమైన నిర్ణయమని పేర్కొన్నారు. మధుయాష్కి గౌడ్ సమర్థవంతమైన నాయకత్వంలో ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ దేశవ్యాప్తంగా మరింత బలోపేతం అవుతుందని, ఐటీ, వైద్య, న్యాయ, విద్యా రంగాల నిపుణులకు అండగా నిలిచే ఒక బలమైన వేదికగా రూపుదిద్దుకుంటుందని పోచబోయిన సురేష్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. నాయకులను ప్రోత్సహించడంలో ముందుండే మధుయాష్కి గౌడ్‌ను ఈ పదవికి ఎంపిక చేసినందుకు ఏఐసీసీ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు సురేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో మధుయాష్కి గౌడ్ మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించి ప్రజాసేవలో ముందంజలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



# మీ గోడు చెప్పండి.. పరిష్కారం పొందండి!

**నందిగామలో ప్రజా సమస్యల పై ప్రత్యేక గ్రీవెన్స్**
**సెప్టెంబర్ 11న ఆర్.ఎస్.**
**గార్డెన్స్‌లో పీజీఆర్ఎస్..**
**జిల్లాస్థాయి అధికారులు హాజరు.**




నందిగామ,నిర్భయవార్త ప్రతినిధి,ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి సత్వర పరిష్కారం చూపించడమే లక్ష్యంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) నందిగామ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోకి రానుంది.
"ఒక నెల -- ఒక నియోజక వర్గం -- నాలుగుపర్యటనలు" కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 11వ తేదీశుక్రవారం నందిగామ మధిర రోడ్డులోని ఆర్.ఎస్. గార్డెన్స్‌లో ఉదయం 10 గంటల నుంచి ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ తెలిపారు.ఇది కేవలం గ్రీవెన్స్ కాదు.. ప్రజలకు పరిష్కార వేదిక! తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేకుండా ప్రజలు నేరుగా జిల్లాస్థాయి అధికారులను కలసి తమ సమస్యలను వివరించే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ, భూములు, పింఛన్లు, సంక్షేమ పథకాలు, రహదారులు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, విద్య, వైద్యం తదితర ప్రభుత్వ సేవలకు సంబంధించిన సమస్యలపై ప్రజలు అర్జీలు సమర్పించ వచ్చు.మీ సమస్య చిన్నదై నా.. పరిష్కారం ముఖ్యం
ప్రజల సమస్య పరిమాణం ఏదైనా దానిని అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. అర్జీలను సంబంధిత అధికారులు పరిశీలించి, సమస్య స్వభావాన్ని బట్టి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతారని తెలిపారు. "సమస్యను మనసులో పెట్టుకుని బాధపడటం కాదు.. పరిష్కారం కోసంప్రభుత్వాన్ని ఆశ్రయించాలి" అనే అవగాహన ప్రజల్లో పెరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజలారా.. మీ హక్కునువినియోగించుకోండి
నందిగామ నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామం నుంచి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు. సమస్య ఉన్న ప్రతి ఒక్కరూ సంబంధిత వివరాలతో అర్జీ సిద్ధం చేసుకుని గ్రీవెన్స్ వేదికకు హాజరై అధికారులకు అందించాలని సూచించారు.
ప్రజల సమస్యలను స్వయం గా తెలుసుకుని పరిష్కార మార్గాలను అన్వేషించేందుకు జిల్లాస్థాయి అధికారులు ఒకే వేదికపైకి రావడం ఈ కార్యక్రమం ప్రత్యేకత.
"అధికారుల కోసం ఎదురు చూడొద్దు.. మీ సమస్యను మీరు వినిపించండి!"
ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం ప్రతి పౌరుడి హక్కు. ఆ హక్కును వినియోగించుకుని తమ సమస్యలకు పరిష్కారం పొందేందుకు నందిగామ ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. వేదిక: ఆర్.ఎస్. గార్డెన్స్, మధిర రోడ్డు, నందిగామ తేదీ: సెప్టెంబర్ 11, శుక్రవారం
సమయం: ఉదయం 10 గంటల నుంచి"మీ సమస్యను వినిపించండి.. పరిష్కారానికి తొలి అడుగు వేయండి!"

# పవిత్ర కోనేరు కోసం పోరాటం..

**ప్రజలంతా ఒక్కటవ్వాలి!**
**ఆక్రమణలు తొలగించే వరకు ఉద్యమం ఆగదు.**
**నాలుగో రోజు రిలే నిరాహార దీక్షలకు బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చలికూర పుష్పరాజు మద్దతు.**






నందిగామ,నిర్భయవార్త ప్రతినిధి :నందిగామ శివాలయ పవిత్ర కోనేరు పుష్కరిణి పరిరక్షణ కోసం ప్రారంభమైన ప్రజా ఉద్యమం రోజురోజుకూ ఉధృతమవుతోంది. కోనేరు పరిధిలోని ఆక్రమణలను తక్షణమే తొలగించి, తరతరా లుగా కొనసాగుతున్న ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడాలని డిమాండ్ చేస్తూ కోనేరు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం నాలుగో రోజుకు చేరుకున్నాయి.నాలుగో రోజు దీక్షలకు బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చలికూర పుష్పరాజు హాజరై ఉద్యమా నికి మద్దతు తెలిపారు.దీక్షలో కూర్చున్న మహిళా భక్తులకు పూలమాలలు వేసి వారిని దీక్షలో కూర్చోబెట్టారు. పవిత్ర కోనేరు పరిరక్షణ కోసం మహిళలు, భక్తులు ముందుకు వచ్చి నిరాహార దీక్షలో పాల్గొనడం ఉద్యమా నికి మరింత బలాన్ని చేకూర్చింది. కోనేరు అంటే కేవలం నీటి వనరు కాదు.. మన చరిత్రకు సజీవ సాక్ష్యంనందిగామ శివాలయ పవిత్ర కోనేరు పుష్కరిణి కేవలం ఒక నీటి వనరు కాదని, మన పూర్వీకుల ఆధ్యాత్మిక విశ్వాసాలకు, చారిత్రక వారసత్వానికి ప్రతీక అని ఉద్యమకారులు పేర్కొన్నారు.ఏళ్ల తరబడి ప్రజలఆధ్యాత్మిక జీవితంలో భాగంగా ఉన్న పవిత్ర కోనేరు ఆక్రమణలకు గురికావడం ఆందోళన కలిగించే విషయమని వారు అన్నారు. భవిష్యత్ తరాలకు ఈ పవిత్ర వారసత్వాన్ని అందించాలంటే ఇప్పుడే పరిరక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. "మన వారసత్వాన్నికాపాడుకోవడం మనందరి బాధ్యత" కోనేరు పరిరక్షణ ఒక వ్యక్తి లేదా ఒక వర్గానికి సంబంధించిన అంశం కాదని, నందిగామ ప్రజలందరి బాధ్యత అని నిర్వాహకులు స్పష్టం చేశారు.హిందూ సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు, యువత, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో ఉద్యమంలో పాల్గొని తమ మద్దతు తెలియజేయాలని పిలుపు నిచ్చారు. ప్రజలు ఐక్యంగా ముందుకు వచ్చి తమ ఆధ్యాత్మిక వారసత్వాన్ని పరిరక్షించుకోవాలని కోరారు."నేడు మనం కాపాడితేనే రేపటి తరాలు ఈ పవిత్ర వారసత్వాన్ని చూడగలవు. కోనేరు పరిరక్షణ కోసం ప్రజలంతా కలిసికట్టుగా నిలబడాలి" అని ఉద్యమ కారులు పిలుపునిచ్చారు.ఆక్రమణల తొలగింపే ప్రధాన డిమాండ్ పవిత్ర కోనేరు పరిధిలోని ఆక్రమణలను వెంటనే తొలగించి, కోనేరు పూర్వ వైభవాన్ని పునరుద్ధరించాలని కోనేరు పరిరక్షణ కమిటీ డిమాండ్ చేసింది. కోనేరు పరిరక్షణే తమ ఏకైక లక్ష్యమని, సమస్య పరిష్కారం అయ్యే వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేసింది.

# పిల్లల ఆకలి మాకొద్దు...

**నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల నుంచి వెళ్లిపోవడమే మాకు ముద్దు...!?**
**పలువురు ఉపాధ్యాయుల నిర్లక్ష్యం వైఖరితో ఆకలితో అలమటించిన విద్యార్థులు.**



నాయుడుపేట, నిర్భయవార్త ప్రతినిధి : ప్రభుత్వ పాఠశాలలో పిల్లల సంక్షేమం కొరకు పనిచేయాల్సిన ఉపాధ్యాయులు ప్రభుత్వ నిబంధనలను విరుద్ధంగా పాఠశాలను వదిలి వెళ్లిపోయి పిల్లలను ఆకలితో అలమటింపజేసేలా ప్రవర్తించిన సంఘటన తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణం రాజగోపాలపురం ప్రత్యేక ప్రాథమిక పాఠశాలలో చోటుచేసుకుంది. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం 12 గంటలకు అందించాల్సి ఉంది. కానీ ఉపాధ్యాయులు మరియు అధికారుల పర్యవేక్షణ లోపంతో మధ్యాహ్నం భోజనం 1.10గంటలకు రావడంతో విద్యార్థులు ఆకలితో అలమటించారని తల్లిదండ్రులు వాపోయారు. మధ్యాహ్న భోజన విషయంలో పర్యవేక్షించాల్సిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాఠశాలలో లేకపోవడంతో విద్యార్థుల ఆకలి వేదనకు అడ్డు లేకుండా పోయిందని తల్లిదండ్రులు ఆవేదన చెందారు. పాఠశాలలో పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులను పట్టించుకోకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలను వదిలి వెళ్ళిపోతున్నారని తల్లిదండ్రులు బాహాటంగా ఆరోపిస్తున్నారు. పర్యవేక్షించాల్సిన విద్యాశాఖ అధికారులు పాఠశాల వదిలిపోతున్న ఉపాధ్యాయుల ఒత్తిళ్ళకు తలొగ్గి పట్టించుకోవడంలేదని తల్లిదండ్రులు బాహాటంగా ఆరోపిస్తున్నారు. పాఠశాలలో పనిచేస్తున్న పలువురు ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క సంక్షేమాన్ని మరియు భవిష్యత్తును పక్కనపెట్టి ప్రైవేటు కార్యక్రమాల వైపు మొగ్గు చూపుతున్నారని తల్లిదండ్రులు బాహాటంగా విమర్శిస్తున్నారు. ఈ ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం నుంచి వేతనాలు తీసుకుంటూ ప్రైవేటు సంస్థలకు కొమ్ముకాస్తున్నారని తల్లిదండ్రులు బాహాటంగా విమర్శిస్తున్నారు. పాఠశాలలో పనిచేస్తున్న పలువురు ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ అధికారులు అండదండలు ఇటు ప్రత్యక్షంగానూ అటు పరోక్షంగా ఉన్నాయని

# "ఆరోగ్యవంతమైన తరం.. బలమైన ఆంధ్రప్రదేశ్!"

## చిల్లకల్లులో ఘనంగా పోషణ్ మాసం--2026 ప్రారంభం.

## "మన అంగన్‌వాడీ -- మన బాధ్యత"తో ప్రజల్లో పోషకాహారంపై చైతన్యం.



జగ్గయ్యపేట, నిర్భయవార్త ప్రతినిధి,చిన్నారులకు పౌష్టికాహారం అందించడం, గర్భిణీలు-- బాలింతల ఆరోగ్యాన్ని పరిరక్షించడం, మహిళల్లో పోషకాహారంపై అవగాహన పెంపొందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్(తాతయ్య) అన్నారు. జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు గ్రామం లోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో పోషణ్ మాసం--2026 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కార్యక్రమాన్ని ప్రారంభించారు. "మన అంగన్‌వాడీ -- మనబాధ్యత" అనే నినాదంతో సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు నిర్వహిస్తున్న పోషణ్ మాసం కార్యక్రమంలో భాగంగా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, మహిళలు, తల్లిదండ్రులకు పౌష్టికాహారం, ఆరోగ్య పరిరక్షణ, బాలల శారీరక--మానసిక వికాసం, పరిశుభ్రత, సమాజ భాగస్వామ్యం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. పోషకాహారమే ఆరోగ్యకర భవిష్యత్తుకు పునాది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పౌష్టికాహారం అత్యంత కీలకమని అన్నారు. గర్భిణీలు, బాలింతలు సమతుల్యమైన ఆహారం తీసుకోవడం ద్వారా తల్లి, బిడ్డ ఆరోగ్యాన్ని కాపాడుకోవ చ్చని సూచించారు. చిన్న వయస్సులోనే పిల్లలకు సరైన పోషకాహారం అందించడం ద్వారా వారి శారీరక,మానసిక వికాసానికి బలమైన పునాది వేయవచ్చన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు కేవలం పిల్లలకు ఆహారం అందించే కేంద్రాలు మాత్రమే కాకుండా.. చిన్నారుల ఆరోగ్యం, విద్యా వికాసం, తల్లుల సంక్షేమం, కుటుంబ ఆరోగ్యంపై అవగాహన కల్పించే కీలక కేంద్రాలుగాపనిచేస్తున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.పోషకాహార లోపాన్ని తరిమికొట్టాలి చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు ప్రతి కుటుంబం బాధ్యత తీసుకోవాలనిపిలుపునిచ్చారు. తల్లిదండ్రులు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు పరస్పర సమన్వయంతో పనిచేసిన ప్పుడే సంపూర్ణ ఆరోగ్య సమాజాన్నినిర్మించగలమన్నారు. "పిల్లల ఆరోగ్యం కేవలం తల్లిదండ్రుల బాధ్యత కాదు.. సమాజం మొత్తం బాధ్యత. నేటి ఆరోగ్యవంతమైన చిన్నారులే రేపటి బలమైన సమాజానికి పునాది" అని ఎమ్మెల్యే అన్నారు.అంగన్‌వాడీల బలోపేతానికి ప్రభుత్వం కృషి అంగన్‌వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేస్తూచిన్నారులు, మహిళల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మహిళలు, చిన్నారుల ఆరోగ్యం, పోషణ, సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.ప్రతి కుటుంబం అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం, ఆరోగ్య సేవలు, అవగాహన కార్యక్రమాలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. రిటైర్డ్ అంగన్‌వాడీ సిబ్బందికి ఘన సత్కారం కార్యక్రమం అనంతరం పదవీ విరమణ చేసిన అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. చిన్నారులు, మహిళలు, కుటుంబాల ఆరోగ్యం కోసం వారు అందించిన సేవలను ఈ సందర్భంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఇందుగుపల్లి ఎంపీటీసీ చావా నాగేశ్వరరావు, ఐసీడీఎస్ అధికారులు సత్యవాణి, సరళ, డాక్టర్ షైల, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆశా కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు."పోషకాహారం ప్రతి ఇంటి హక్కు.. ఆరోగ్యం ప్రతి ఒక్కరి బాధ్యత.. ఆరోగ్యవంతమైన తరం నిర్మాణమే మన లక్ష్యం" అనే సందేశంతో పోషణ్ మాసం కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మంగళగిరి ఎంవీఐ కార్యాలయం

## ఏజెంట్లతో వెళ్తేనే పనులు లేకుంటే కొర్రీలతో కాళ్లరిగేలా తిప్పుకుంటున్న సిబ్బంది




మంగళగిరి, నిర్భయవార్త ప్రతినిధి : ప్రజలకు సులభంగా సేవలు అందించాల్సిన చోట, మధ్యవర్తులు (ఏజెంట్లు) ఆధిపత్యం పెరిగిపోవడంతో, నేరుగా వెళ్లే సాధారణ వ్యక్తుల పనులు రోజులు, వారాలు పట్టే పరిస్థితి ఏర్పడింది. నేరుగా వెళ్లిన ప్రజల పనులు నిబంధనల పేరుతో అధికారులు చేయడం లేదు. అదే పని కోసం ఏజెంట్ ద్వారా వెళితే క్షణాలలో అధికారులు సంతకాలు చేస్తున్నారు. మంగళగిరి ఎంవీఐ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి అక్రమాలకు ప్రత్యేక కథనం ఇది..మంగళగిరి రవాణా శాఖ కార్యాలయంలో సామాన్య ప్రజలకు సేవలు అందడంలో తీవ్ర అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎంవీఐ కార్యాలయంలో ప్రతి పనిని ఏజెంట్ల ద్వారా వెళ్తేనే చేస్తున్నారు. ఐదు మండలాలకు చెందిన ప్రజలు అవసరాల నిమిత్తం అక్కడికి రావాల్సి ఉంటుంది.ఎంవీఐ, ఏఎంవీఐతో పాటు పలువురు సిబ్బంది పనిచేస్తున్నారు. ప్రజలకు సులభంగా సేవలు అందించాల్సిన చోట, మధ్యవర్తులు (ఏజెంట్లు) ఆధిపత్యం పెరిగిపోవడంతో నేరుగా వెళ్లే సాధారణ వ్యక్తుల పనులు రోజులు, వారాలు పట్టే పరిస్థితి ఏర్పడింది. నేరుగా వెళ్లిన ప్రజల పనులు నిబంధనల పేరుతో అధికారులు చేయడం లేదు. అదే పని కోసం ఏజెంట్ ద్వారా వెళితే క్షణాలలో సంతకాలు చేస్తున్నారు.

**ఏజెంట్ల ద్వారా వెళితేనే పనులు...**

డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్, ట్రాన్స్‌ఫర్ ఆఫ్ ఓనర్‌షిప్ తో పాటు పలు పనుల కోసం కార్యాలయానికి వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదే పనులను ఏజెంట్ల ద్వారా చేయించుకుంటే గంటల్లోనే పూర్తవుతున్నాయనే ఆరోపణలు వినిపి స్తున్నాయి. "ఏజెంట్‌కు డబ్బు ఇస్తే ఫైల్ కదులుతుంది... లేదంటే అదే ఫైల్ రోజులు పడుతుంది" అని ఆవేదన వ్యక్తమవుతోంది. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం ఆన్ లైన్ సేవలు అమలు చేసినా ఎంవీఐ కార్యాలయంలో ఏజెంట్ల ద్వారా పనులు జరుగుతు న్నాయి.కొందరు బ్రోకర్లు దుకాణాల ను ఏర్పాటు చేసుకుని ప్రజలను ఆకర్షించడం సాధారణంగా మారింది. కొత్తగా వచ్చే వారిని 'మీ పని వెంటనే చేస్తాం'అంటూ ఒప్పించి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని సమాచారం. ఈ బ్రోకర్లకు కొందరు సిబ్బంది మద్దతు ఉందనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.


**ఆన్‌లైన్ సేవలు ఉన్నా ప్రయోజనం లేదు**

ప్రభుత్వం చాలా సేవలను ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకొచ్చినా, టెక్నికల్ సమస్యలు, అవగాహన లోపం కారణంగా ప్రజలు మళ్లీ కార్యాలయానికి రావాల్సి వస్తోంది. ఈ పరిస్థితిని బ్రోకర్లు అవకాశంగా మార్చుకుని దోపిడీకి పాల్పడుతున్నారని విమర్శలు ఉన్నాయి. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఏజెంట్లు అందిన కాడికి దోపిడీ చేస్తున్నారు. ఏజెంట్లకు రవాణా శాఖ అధికారుల ప్రోత్సహం ఉండడంతో అవినీతి పెరిగిపోతుంది.

**ఫీజులు ఒకటి -- వసూళ్లు మరొకటి..**

ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు ఒకవైపు ఉండగా, ఏజెంట్ల ద్వారా చేయించుకుంటే రెట్టింపు నుంచి మూడు రెట్లు వరకు వసూలు చేస్తున్నారని బాధితులు చెబుతున్నారు.ప్రత్యేకంగా లైసెన్స్, ఫిట్‌నెస్ వంటి పనుల్లో ఈ అక్రమాలు ఎక్కువగా జరుగుతున్నాయని సమాచారం. రవాణా శాఖ అధికారులపై అవినీతి ఆరోపణలు వస్తున్నప్పటికీ, ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అక్రమా లపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మౌనం వహించడం అనుమానాలకు తావిస్తోంది. ఎవరైనా ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించడం లేదు. ఎంవీఐ కార్యాలయంలో పర్యవేక్షణ చేయవలసిన జిల్లా స్థాయి అధికారులు వారి మామూళ్ల ను వారు అందుకుంటూ మిన్న కుండిపోతున్నారనే విమర్శలు ఉన్నాయి. ప్రజలకు సేవ చేయాల్సిన కార్యాలయం అవినీతి కేంద్రంగా మారితే ప్రభుత్వంపై నమ్మకం దెబ్బతి ంటుంది. మంగళగిరి ఎంవీఐ కార్యాలయంలో జరుగుతున్న ఈ అక్రమాలపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, పారదర్శకత తీసుకురావాల్సిన అవస రం ఉందని ప్రజలు కోరుతన్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# నగరంలోశిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలి.,విజయవాడ,,"కమిషనర్ ధ్యానచంద్ర




విజయవాడ నిర్భయవార్త ప్రతినిధి : ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ నగర పరిధిలో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ భవనాలను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఎస్టేట్ మరియు టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు.గురువారం ఉదయం నగరంలో శిథిలావస్థలో ఉన్న ప్రైవేట్, పబ్లిక్ భవనాల పరిస్థితిపై అధికారులతో సమీక్షించిన కమిషనర్, నిర్మాణపరంగా స్థిరత్వం లేని, ప్రజలకు ప్రమాదకరంగా ఉన్న భవనాలను గుర్తించి, నిబంధనల ప్రకారం సీజ్ చేయడంతో పాటు అవసరమైన తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు.నగరంలో ప్రభుత్వ, ప్రైవేట్ భవనాల్లో నిర్మాణ స్థిరత్వం లేని, నివాసానికి లేదా వినియోగానికి సురక్షితం కాని భవనాలను సమగ్రంగా గుర్తించి, వాటిలో నివసిస్తున్న లేదా కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారిని ఖాళీ చేయించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.వీఎంసీ పరిధిలోకి రాని, ఇతర ప్రభుత్వ శాఖలు లేదా సంస్థల పరిధిలో ఉన్న ప్రమాదకర భవనాలకు సంబంధించి ఆయా శాఖలకు వెంటనే లేఖలు రాసి, భవనాల పరిస్థితినితెలియజేయడంతో పాటు అందులో నివసిస్తున్న వారిని ఖాళీ చేయించి, అవసరమైన చర్యలు చేపట్టేలా సమన్వయంచేసుకోవాలని కమిషనర్ ఆదేశించారు.అదేవిధంగా విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ఎస్టేట్ ఆస్తుల్లో శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి, నిబంధనల ప్రకారం వాటిని వెంటనే తొలగించేందుకు (డిమాలిషన్) చర్యలు చేపట్టాలనిఅధికారులను ఆదేశించారు.



# సూర్య సీన్ మారింది.. ఆవేశం మేకర్ తో ఇలా..

తాజాగా వాటిని నిజం చేస్తూ మేకర్స్ అఫీషియల్ అనౌన్స్మెంట్ చేశారు. విడుదలైన టైటిల్ టీజర్ లో సూర్య లుక్ మెయిన్ అట్రాక్షన్ గా నిలిచింది. కోలీవుడ్ స్టార్ హీరో సూర్య వరుస సినిమాలతో సందడి చేస్తున్నారు. ఇటీవల విశ్వనాథ్ అండ్ సన్స్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆయన.. ఇప్పుడు మరో ఇంట్రెస్టింగ్ ప్రాజెక్టుతో సిద్ధమవుతున్నారు. ఆ సినిమాకు సీన్ అనే టైటిల్ ను ఫిక్స్ చేశారు. రోమాంచం, ఆవేశం వంటి చిత్రాలను తెరకెక్కించిన మాలీవుడ్ డైరెక్టర్ జీతూ మాధవన్ ఆ సినిమాను రూపొందిస్తున్నారు. లేటెస్ట్ గా టైటిల్ ను అఫీషియల్ గా ప్రకటిస్తూ మూవీ టీమ్ టీజర్ ను రిలీజ్ చేసింది.




ఇప్పటివరకు సూర్య 47గా పిలుస్తున్న ఆ సినిమాకు సీన్ అనే టైటిల్ ను ఫిక్స్ చేస్తున్నట్లు కొంతకాలంగా వార్తలు వస్తున్నాయి. తాజాగా వాటిని నిజం చేస్తూ మేకర్స్ అఫీషియల్ అనౌన్స్మెంట్ చేశారు. విడుదలైన టైటిల్ టీజర్ లో సూర్య లుక్ మెయిన్ అట్రాక్షన్ గా నిలిచింది. షార్ట్, టీషర్ట్ లో సరికొత్త మేకోవర్ లో కనిపించిన ఆయన.. స్టైలిష్ గా ఎంట్రీ ఇచ్చారు. జైలులో ఖైదీల మధ్య నుంచి ఓ పోలీస్ అధికారి భుజంపై చేయి వేసుకుని సూర్య నడుచుకుంటూ వచ్చే సీన్ అందరినీ ఆకట్టుకుంటోంది. టీజర్ ను చూస్తుంటే సూర్య ఇప్పటివరకు చేసిన పాత్రలకు భిన్నంగా సీన్ సినిమాలో కనిపించబోతున్నట్లు తెలుస్తోంది. జీతూ మాధవన్ స్టైల్ కు తగ్గట్టుగా మాస్ యాక్షన్ తో పాటు కామెడీకి కూడా ఇంపార్టన్స్ ఉండనున్నట్లు సమాచారం. ముఖ్యంగా సూర్య రోల్ చుట్టూ ఉండే సీన్స్ సినిమాపై హైప్ పెంచుతున్నాయి. అయితే స్టోరీ, రోల్స్ కు సంబంధించిన పూర్తి వివరాలను మాత్రం మూవీ టీమ్ ప్రస్తుతానికి వెల్లడించలేదు. సినిమాలో సూర్యకు జోడీగా మాలీవుడ్ బ్యూటీ నజ్రియా నజీమ్ నటిస్తోంది. ప్రేమలు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు కూడా చేరువైన యాక్టర్ నస్లెన్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆనంద్ రాజ్, లాల్, రాజ్ ప్రియన్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. సూర్య, జ్యోతికకు చెందిన 2డీ ఎంటర్టైన్మెంట్ ఆ చిత్రాన్ని నిర్మిస్తోంది. సినిమాకు మరో స్పెషాలిటీ మ్యూజిక్. మలయాళంలో తనదైన మ్యూజిక్ తో ఆకట్టుకుంటున్న సుశిన్ శ్యామ్ ఆ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. జీతూ మాధవన్ గత చిత్రాలైన రోమాంచం, ఆవేశం సినిమాలకు కూడా సుశిన్ శ్యామ్ మ్యూజిక్ అందించారు. దీంతో సీన్ కు కూడా అదిరిపోయే బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఉంటుందని అభిమానులు ఆశిస్తున్నారు. ఇక సూర్య నుంచి ఈ ఏడాది ఇప్పటికే రెండు సినిమాలు వచ్చాయి. మే 15న కరుప్పు, ఆ తర్వాత ఆగస్టు 14న విశ్వనాథ్ అండ్ సన్స్ ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. ఇప్పుడు సీన్ ఈ ఏడాది సూర్య నుంచి రాబోతున్న మూడో సినిమా కానుంది. ఇక సీన్ మూవీని దీపావళి కానుకగా 2026 నవంబర్ 6న థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. అదే రోజున రణ్‌బీర్ కపూర్, యశ్, సాయి పల్లవి నటిస్తున్న రామాయణ కూడా ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో రెండు భారీ చిత్రాల మధ్య బాక్సాఫీస్ పోటీ ఇంట్రెస్టింగ్ గా మారనుంది. మరి సూర్య సీన్ మూవీ ఎలాంటి రిజల్ట్ అందుకుంటుందో చూడాలి.

# 100 కోట్లకు పైగా థియేట్రికల్ లాభాలు సాధించిన సినిమాలెన్ని?

అదే బాటలో ఎన్టీఆర్, రామ్ చరణ్‌లతో రాజమౌళి తెరకెక్కించిన -ఆర్ఆర్ఆర్- కూడా థియేట్రికల్ రన్‌లోనే డిస్ట్రిబ్యూషన్ వర్గాలకు భారీ నికర లాభాలను అందించిన ఆల్‌టైమ్ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. తెలుగు పరిశ్రమ స్థాయి పాన్-ఇండియా రేంజ్‌కు పెరిగిన తర్వాత వందల కోట్ల వసూళ్లు సాధించడం సాధారణ



విషయంగా మారింది. అయితే ఒక సినిమా బాక్సాఫీస్ వద్ద కేవలం 100 కోట్లు.. 200 కోట్లు గ్రాస్ వసూలు చేయడం వేరు.. థియేట్రికల్ హక్కుల కొనుగోలు వ్యయం పోను బిజినెస్ పరంగా డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలకు ఏకంగా 100 కోట్లకు పైగా నికర లాభాలు అందించడం వేరు. టాలీవుడ్ చరిత్రలోనే కేవలం థియేట్రికల్ రన్ ద్వారానే 100 కోట్ల ప్రాఫిట్ మార్కును అందుకున్న సినిమాలు చాలా అరుదుగా ఉంటాయి. ఆ అరుదైన ఫీట్ సాధించిన ఎనిమిది చిత్రాలున్నాయి. ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలిచినవి రాజమౌళి దృశ్యకావ్యాలు -బాహుబలి: ది బిగినింగ్-, -బాహుబలి: ది కన్క్లూజన్-, -'ఆర్ఆర్ఆర్-. -బాహుబలి 1- తెలుగు సినిమా బాక్సాఫీస్ హద్దులను పూర్తిగా చెరిపేసి నిర్మాతలకు, కొను గోలుదారులకు భారీ లాభాలను తెచ్చిపెట్టింది. ఇక -బాహుబలి 2- ప్రపంచవ్యాప్తంగా 1800 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసి, డిస్ట్రిబ్యూటర్లకు వందల కోట్ల ప్రాఫిట్స్ అందించింది. అదే బాటలో ఎన్టీఆర్, రామ్ చరణ్‌లతో రాజమౌళి తెరకెక్కించిన -ఆర్ఆర్ఆర్- కూడా థియేట్రికల్ రన్‌లోనే డిస్ట్రిబ్యూషన్ వర్గాలకు భారీ నికర లాభాలను అందించిన ఆల్‌టైమ్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది.ఐకాన్ స్టార్ అల్లు అర్జున్- సుకుమార్ కాంబినేషన్లో తెరకెక్కిన -పుష్ప 2: ది రూల్-, ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ తెరకెక్కించిన -కల్కి 2898ఏడీ- చిత్రాలు పాన్-ఇండియా స్థాయిలో సంచలనం సృష్టించాయి. ఈ రెండూ భారీ బడ్జెట్ - అత్యధిక థియేట్రికల్ బిజినెస్ జరుపుకున్నా? ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ వద్ద సృష్టించిన ప్రభంజనంతో 100 కోట్లకు పైగా నికర లాభాలను అందించి సరికొత్త రికార్డులను నెలకొల్పాయి. పరిమిత బడ్జెట్‌తో వచ్చి బాక్సాఫీస్‌ను షేక్ చేసిన -హనుమాన్- కూడా ఈ జాబితాలో ఉంది. తేజ సజ్జా కథానాయకుడిగా ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా 300 కోట్లకు పైగా గ్రాస్ సాధించింది. తక్కువ ధరకు థియేట్రికల్ రైట్స్ అమ్ముడవడంతో డిస్ట్రిబ్యూటర్లకు పెట్టుబడిపై కొన్ని రెట్ల లాభం తెచ్చిపెట్టి 100 కోట్ల ప్రాఫిట్ క్లబ్‌లో చేరిన అసాధారణ చిత్రంగా నిలిచింది. అలాగే విక్టరీ వెంకటేష్- అనిల్ రావిపూడి కలయికలో రిలీజ్ అయిన -సంక్రాంతికి వస్తున్నాం- చిత్రం కూడా థియేట్రికల్ రన్‌లో ఈ మైలురాయిని చేరుకుంది. పండుగ రేస్‌లో విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద 250 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లు సాధించి కొనుగోలుదారులందరికీ 100 కోట్లకు పైగా నికర లాభాలను అందించి వెంకటేష్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ ప్రాఫిటబుల్ సినిమాగా రికార్డు సృష్టించింది.

# చరణ్ ని చుట్టుకున్న 'మిడ్ వీక్ ఎలిమిలేషన్'?

హై రిస్క్ జోన్‌లో ఉన్నవారు ఏ క్షణమైనా, ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా హౌస్ నుంచి ఎలిమినేట్ అవ్వొచ్చని ఆల్రెడీ వారం మొదట్లోనే బిగ్ బాస్ బాంబు పేల్చిన సంగతి మనకి తెల్సిందే.బిగ్ బాస్ తెలుగు సీజన్ 10లో మొదటి వారమే ఊహించని ట్విస్ట్ ఎదురు కాబోతోంది. ఇప్పటికే 16 మంది ఉన్న హౌస్ లో ఒక సంచలన మిడ్-వీక్ ఎలిమినేషన్ జరగనుందని, అందులో ఆర్‌జే చరణ్ ఎలిమినేట్ అయ్యే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని ఇంటర్నెట్ లో వార్తలు హల్చల్ చేస్తున్నాయి. ఒకవేళ ఇదే కనుక నిజం అయితే, అది బిగ్ బాస్ చరిత్రలో మొదటి సారి జరుగుతుంది అని చెప్పుకోవచ్చు. ఇప్పటి దాకా ఏ సీజన్ లోనూ మొదటి వారమే మిడ్ వీక్ ఎలిమినేషన్ జరగక పోవడం గమనార్హం. హై రిస్క్ జోన్‌లో ఉన్నవారు ఏ క్షణమైనా, ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా హౌస్ నుంచి ఎలిమినేట్ అవ్వొచ్చని ఆల్రెడీ వారం మొదట్లోనే బిగ్ బాస్ బాంబు పేల్చిన సంగతి మనకి తెల్సిందే. రెడ్, బ్లూ టీమ్స్ మధ్య జరిగిన హోరాహోరీ పోరులో ఇద్దరు కంటెస్టెంట్లు డేంజర్ జోన్‌లో పడ్డారు. బ్లూ టీమ్ నుంచి ఆటో రామ్ ప్రసాద్, మరో టీమ్ నుంచి ఆర్‌జే చరణ్ నేరుగా 'హై రిస్క్ జోన్'లోకి వెళ్లారు. తక్కువ ఓట్లు వచ్చిన వారిని పంపిస్తారా? లేక ఈ ఇద్దరిలో ఒకరిని నేరుగా ఎలిమినేట్ చేస్తారా? అన్నది ఆసక్తికరంగా మారింది. అయితే అగ్నిపరీక్ష లో పాల్గొన్న భాగీ అనే కంటెస్టెంట్ వీడియో పెడుతూ చరణ్ ఎలిమినేటి అయినట్టున్నాడు అనే సమాచారాన్ని ఇచ్చింది. నిజానికి రామ్ ప్రసాద్కు బయట మంచి ఫాలోయింగ్ ఉంది. దానికి తోడు హౌస్‌లో అందరితో కలిసిపోతూ, తన



మార్క్ కామెడీతో, టాస్కుల్లో చురుకుగా ఉంటూ స్ట్రాంగ్ కంటెస్టెంట్‌గా పేరు తెచ్చుకుంటున్నాడు. కాబట్టి రామ్ ప్రసాద్ ఎలిమినేట్ అయ్యే ఛాన్స్ దాదాపు లేదు.కానీ చరణ్ మాత్రం ఈ రోజు దాకా గేమ్‌లో పెద్దగా ఇన్వాల్వ్ కాకపోవడం, యాక్టివ్‌గా కనిపించకపోవడం అతనికి తీవ్ర నష్టం చేకూరుస్తోంది. పైగా హౌజ్ లో ఇప్పటికిప్పుడు ఇద్దరి మధ్య ఒకళ్ళని సెలెక్ట్ చేసుకోండి అని హౌజ్ మేట్స్ ని బిగ్బాస్ అడిగితే, మెజారిటీ ఆటో రాంప్రసాద్ వైపే మొగ్గు చూపుతుంది. నిజానికి హౌజ్ లో కూడా అదే జరగనుంది అని సమాచారం. అనూహ్య మార్పులు జరిగితే తప్ప, తొలి వారం మిడ్-వీక్ ఎవిక్షన్లో హౌస్ వీడేది చరణ్ అయ్యే అవకాశాలే మెండుగా ఉన్నాయి. ఈ విషయం ధృవీకృతం అవ్వాలంటే, ఎపిసోడ్ వచ్చే వరకు వేచి చూడాల్సిందే.

# 'ది ప్యారడైజ్' మూవీ టికెట్ రేట్లపై మేకర్స్ ఆలోచన..?

నాని 'ది ప్యారడైజ్' చిత్రం నార్త్ అమెరికా బాక్స్ ఆఫీస్ వద్ద ప్రభంజనం సృష్టిస్తోంది. ఒకే థియేటర్ చైన్ ద్వారా వేగంగా వి150ఖ వసూలు చేసి రికార్డు కొట్టగా, ఓవర్సీస్ ప్రీమియర్ల ద్వారా 1.5 మిలియన్ నుంచి 2 మిలియన్ డాలర్ల వరకు వసూళ్లు సాధిస్తుందని అంచనా వేస్తున్నారు.మరోవైపు టికెట్ ధరల పెంపుపై ఇంకా సస్పెన్స్ కొనసాగుతోంది. ఈ సినిమా భారీ ధరకు అమ్ముడవ్వడంతో సింగిల్ స్క్రీన్స్, మల్టీప్లెక్స్‌లలో స్వల్పంగా రేట్లు పెంచాలని బయ్యర్లు కోరుతున్నారు. అయితే పెంపు వల్ల ప్రభుత్వానికి చెల్లించే రుసుములు, జీఎస్టీ మినహాయింపులు పోను నిర్మాతలకు పెద్దగా లాభం ఉండకపోవచ్చని భావిస్తున్నారు.దీంతో ఈ విషయంపై త్వరలో తుది నిర్ణయం తీసుకునేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు. ఇక ఈ సినిమాతో నాని మరోసారి తన సత్తా చాటడం ఖాయమని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.



# సర్దార్ 2 పెట్టింది ఎంత.. రావాల్సింది ఎంత?




మొదటి సర్దార్ ఈ స్థాయిలో సిద్ధమైన సినిమా కాదు. దాదాపు రూ.30 కోట్ల బడ్జెట్‌తో వచ్చిన ఆ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.80 కోట్లకు పైగా గ్రాస్ అందుకుంది.కార్తి సర్దార్ 2 ఈసారి భారీ బడ్జెట్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మొదటి భాగంతో పోలిస్తే సీక్వెల్ స్కేల్ చాలా పెరిగింది. విదేశాల్లో షూటింగ్, యాక్షన్ ఎపిసోడ్స్, ఎస్.జె. సూర్య, మాళవిక మోహనన్, ఆషికా రంగనాథ్ లాంటి పెద్ద కాస్టింగ్‌తో సినిమాను రూపొందించారు. నిర్మాతలు బడ్జెట్‌ను అధికారి కంగా ప్రకటించలేదు. ట్రేడ్ వర్గాల అంచనా ప్రకారం దాదాపు రూ.150 కోట్ల వరకు ఖర్చు జరిగినట్టు టాక్ ఉంది. మొదటి సర్దార్ ఈ స్థాయిలో సిద్ధమైన సినిమా కాదు. దాదాపు రూ.30 కోట్ల బడ్జెట్‌తో వచ్చి న ఆ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.80 కోట్లకు పై గా గ్రాస్ అందుకుంది. తెలుగులో కూడా మంచి లాభాలు ఇచ్చింది. దీంతో రెండో భాగాన్ని పెద్దగా ప్లాన్ చేశారు. కథను విదేశాలకు తీసుకెళ్లడంతో పాటు కార్తి స్పై పాత్రకు మరింత భారీ యాక్షన్ కూడా జోడించారు. సర్దార్ 2 థియేట్రికల్ బిజినెస్‌లో తమిళనాడు మెయిన్ మార్కెట్. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం అక్కడి హక్కులు దాదాపు రూ.54 కోట్ల రేంజ్‌లో జరిగాయి. కార్తి కెరీర్‌లో ఇది పెద్ద డీల్‌గా చెబుతున్నారు. తమిళనాడులోనే డిస్ట్రిబ్యూటర్‌కు ఆ స్థాయికి తగ్గ షేర్ రావాలి. కేరళ, కర్ణాటక, ఓవర్సీస్ మార్కెట్లు కూడా మొత్తం వసూళ్లలో కీలకంగా మారనున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో మాత్రం పరిస్థితి కొంచెం వేరు. సర్దార్ 2ను అన్నపూర్ణ స్టూడియోస్ విడుదల చేస్తోంది. మొదటి సర్దార్‌కు ఏపీ, తెలంగాణలో దాదాపు రూ.5 కోట్ల బిజినెస్ జరగగా, రూ.5.5 కోట్ల షేర్ టార్గెట్‌గా ఉండేది. చి వరకు దాదాపు రూ.7 నుంచి రూ.8 కోట్ల మధ్య షేర్ సాధించినట్టు అప్పటి ట్రేడ్ రిపోర్ట్స్ ఉన్నాయి. ఆ తర్వాత కార్తి జపాన్ తెలుగు బిజినెస్ రూ.6 కోట్ల రేంజ్‌లో జరిగింది. సత్యం సుందరం కూడా దాదాపు అదే స్థాయిలో వెళ్లింది. ఇప్పుడు సర్దార్ బ్రాండ్, సీక్వెల్ హైప్ కలవడంతో సర్దార్ 2కు తెలుగు రాష్ట్రాల్లో రూ.8 నుంచి రూ.10 కోట్ల షేర్ వస్తే మంచి థియేట్రికల్ రన్‌గా ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. గ్రాస్ పరంగా ఇది దాదాపు రూ.15 కోట్లకు పైగా వెళ్లాల్సిన రేంజ్. ప్రపంచవ్యాప్తంగా సర్దార్ 2కు రూ.150 కోట్లకు పైగా గ్రాస్ వస్తే సినిమా చేసిన స్కేల్‌కు తగ్గ స్థాయిలో నిలుస్తుందని ట్రేడ్‌లో అంచనా లు ఉన్నాయి. ఓటీటీ, శాటిలైట్, ఇతర భాషల హక్కుల ద్వా రా వచ్చే ఆదాయం నిర్మాతలకు అదనంగా ఉంటుంది. అ యితే తమిళనాడులో రూ.54 కో ట్ల బిజినెస్ ఉండటంతో అక్క డ మొదటి వారం వ సూళ్లు చాలా కీలకం. తెలగులో మాత్రం వీకెండ్ లో స్ట్రాంగ్ గా ని లబడాలి. మరి కార్తీ ఏ స్థాయి లో ఆకట్టుకుంటాడో చూ డాలి.

Edited, Printed, Published and Owned by Bavanari Ravi kumar. Printed at M/s Manikanta Enterprises, H.No.4-207/12, Balaji Enclave, Jillelguda Village, Saroornagar Mandal, Dist.Rangareddi, Telangana State. Published at H.No.4-207/12, Balaji Enclave, Jillelguda Village, Saroornagar Mandal, Dist.Rangareddi, Telangana State. Editor: Bavanari Ravi Kumar. RNI No.TELTEL/2014/55197